www.vishalabharati.com
epaper.vishalabharati.com

సోమవారం
26 జూన్ 2023, హైదరాబాద్
సంపుటి: 1, సంచిక: 246

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



కమల వికాసంతోనే

# తెలంగాణ అభివృద్ధి సాధ్యం


## బీఆర్ఎస్ అంటే భ్రష్టాచార రాక్షసుల సమితి

## రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు దుఃఖంలో ఉన్నారు

## మోడీ పాలనలో దేశం పురోగమిస్తుంది

## బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

**నాగర్ కర్నూల్-విశాల భారతి:** తెలంగాణలో రూ. 11,000 కోట్లతో మోడీ అభివృద్ధి పనులు చేపట్టారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొన్నారు. ఆదివారం మహా జన్‌సంపర్క్ అభియాన్‌లో భాగంగా నాగర్‌కర్నూల్‌లో బీజేపీ నవసంకల్ప సభను నిర్వహించారు. ఈ సభకు జేపీ నడ్డా హాజరయ్యారు. అలంపూర్ జోగులాంబ అమ్మవారికి నమస్కారములు అంటూ జేపీ నడ్డా ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలోనే తెలంగాణ సాధన కోసం అమరులైన వారికి ఆయన నివాళులు అర్పించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు దుఃఖంలో ఉన్నారని పేర్కొన్నారు. కేసీఆర్, ఆయన కుమారుడు, కుమార్తె మాత్రమే సంతోషంగా ఉన్నారని జేపీ నడ్డా విమర్శించారు. మరోవైపు మోడీ పాలనలో దేశం పురోగమిస్తుందని జేపీ నడ్డా పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. 9 ఏళ్ల మోదీ పాలనలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టామని వివరించారు. కేంద్రం 80 కోట్ల మంది ప్రజలకు రేషన్ అందిస్తుందని చెప్పారు. తమ ప్రభుత్వం పేదలకు అంకితమని స్పష్టం చేశారు. మోదీ అధికారంలోకి వచ్చాక పేదరికం 10 శాతానికి పడిపోయిందని జేపీ నడ్డా తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మోడీ.. 4 కోట్ల మందికి ఇళ్లు నిర్మించారని జేపీ నడ్డా తెలిపారు. కమల వికాసంతోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యమని వివరించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు ఏటా రూ.6,000 అందిస్తున్నామని పేర్కొన్నారు. కొవిడ్, ఉక్రెయిన్ యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఏర్పడిందని చెప్పారు. మరోవైపు ఐటీ, ఆటోమొబైల్ సహా అన్ని రంగాల్లోనూ భారత్ దూసుకెళ్తుందని జేపీ నడ్డా వెల్లడించారు. 'తెలంగాణలో రూ.11,000 కోట్లతో మోదీ అభివృద్ధి పనులు చేపట్టారు. తెలంగాణలో ఇండస్ట్రియల్ కారిడార్లు, మెగా టెక్స్‌టైల్‌పార్క్ మోదీ చలవే. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ మోదీ చలవే. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్ అని పేరు మాత్రమే మార్చారు. బీఆర్ఎస్ అంటే భ్రష్టాచార రాక్షసుల సమితి' అని జేపీ నడ్డా వ్యాఖ్యానించారు.



## రాగల రెండు రోజుల్లో రాష్ట్రంలో భారీ వర్షా లు

**వాతావరణ కేంద్రం ప్రకటన**

**హైదరాబాద్-విశాల భారతి:** నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటి నుంచి వాతావరణం చాలా చల్లగా మారిపోయింది. దీనితో పాటు వాతావరణ శాఖ మరో ప్రకటన విడుదల చేసింది. రానున్న రెండు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షా లు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మరోవైపు హైదరాబాద్‌లో వరుసగా రెండోరోజు పలుచోట్ల భారీ వర్షా లు కురుస్తున్నాయి. వాయువ్య బంగాళాఖాతం పరిసరాల్లోని ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాలకు దగ్గరలో ఆవర్తన ప్రభావంతో.. ఇదే ప్రాంతంలో ఇవాళ అల్పపీడనం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అల్పపీడన ప్రభావంతో రానున్న రెండు రోజులపాటు తెలంగాణలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షా లు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షా లు కురుస్తాయని వాతావరణ కేంద్రం ప్రకటన విడుదల చేసింది.

## హస్తినాలో రంజుగా తెలంగాణ

# రాజకీయం..!

## ఢిల్లీకి క్యూ కడుతున్న రాష్ట్ర నేతలు

కేటీఆర్ ఢిల్లీ యాత్రపై రేవంత్ తీవ్ర విమర్శలు

ఈటెల, రాజగోపాల్ ఢిల్లీ పిలుపుపై రోజంతా హైడ్రామా

కాంగ్రెస్ లో వేగంగా మారుతున్న సమీకరణలు

పొంగులేటి, జూపల్లిలతో హస్తినాకు రేవంత్



**తెలంగాణ బ్యూరో - విశాలభారతి :** తెలంగాణ రాజకీయ పరిస్థితులు నానాటికి ముదురుతున్నాయి. నిన్న మొత్తం ఢిల్లీ కేంద్రంగా పాలిటిక్స్ సాగాయి. ఓవైపు కూడికలు, తీసివేతలతో బీజేపీ, కాంగ్రెస్ హైకమాండ్‌లు బిజీగా ఉండగా.. కేటీఆర్ ఢిల్లీ పర్యటన జాతీయ మీడియాలో హడావుడిని పెంచింది. ఓ సందర్భంలో బీజేపీకి వ్యతిరేకంగా విపక్షాల ఐక్యతపైనే సందేహాలు వచ్చేలా మాట్లాడారు. పార్టీలు కాదు ఏకమవ్వాల్సింది.. ప్రజలు అంటూ వ్యాఖ్యానించడంపై చర్చ జరుగుతోంది. మరోవైపు సరిగ్గా విపక్షాల భేటీ సమయంలో కేటీఆర్ ఢిల్లీ పర్యటన చేయడంపై అనేక సందేహాలను లేవనెత్తింది. ఇక బీజేపీలో అలకలు సద్దుమణగడం లేదు.

మిగతా 2లో

## కేటీఆర్ ఢిల్లీ పర్యటన రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదు

రహస్య ఆస్తులను విడిపించుకోవడానికే

బీజేపీ, బీఆర్ఎస్ బంధం తెగిపోయేది కాదు

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



**హైదరాబాద్-, విశాల భారతి:** మంత్రి కేటీఆర్ ఢిల్లీ పర్యటనపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. కేటీఆర్ ఢిల్లీ పర్యటన రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదని, కల్వకుంట్ల కుటుంబ కంపెనీలపై చేసిన ఐటీ దాడుల్లో దొరికిన రహస్య ఆస్తులను విడిపించుకోవడానికేనని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ విషయాలు మీడియాలో రాకుండా కేటీఆర్ మేనేజ్ చేశారన్నారు. ఐటీ దాడుల్లో పట్టుకున్న ఆస్తులను విడిపించుకోవడానికి కేసీఆర్ మోదీకి లొంగిపోయారన్నారు. ఢిల్లీ చుట్టూ ఎన్ని ప్రదక్షిణలు చేసినా తెలంగాణ గల్లీల్లో కేసీఆర్‌ను ఎవరూ నమ్మరని ధ్వజమెత్తారు. తొమ్మిదేళ్ల పాలనలో సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారని రేవంత్ ఆరోపించారు. రూ. 100 కోట్లు మద్యం కుంభకోణంలో కేజ్రీవాల్‌పై విచారణ జరిపిస్తున్న మోదీ.. కేసీఆర్ అవినీతిపై ఎందుకు నోరు మెదపడం లేదని నిలదీశారు. రూ.లక్ష కోట్లు దోచుకున్న కేసీఆర్‌ను ఎందుకు విచారించడం లేదని ప్రశ్నించారు. నిన్న ఢిల్లీలో నడ్డాను, అమిత్ షాలను కలిసి వచ్చిన భాజపా నాయకులు భ్రమలు ఏమీ పెట్టుకోవద్దని సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ బంధం తెగిపోయేది కాదన్నారు. ఎంత కంఠశోష పెట్టుకున్నా వారి మాట ఎవరూ వినరని, తెలంగాణకు పట్టిన చీడ వదలాలంటే ఏకైక ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీనేనని స్పష్టం చేశారు

## ఎమ్మెల్యేల కమీషన్ల బంధుగా దళిత బంద్

○ వైఎస్సార్ టీపి అధినేత వైఎస్ షర్మిల



**హైదరాబాద్ - విశాలభారతి :** దళిత బంద్ పథకం ఎమ్మెల్యేల "కమీషన్ల బంధు" గా మారిందని వైఎస్సార్టీపి అధినేత వైఎస్ షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు. దళితబంధు పథకానికి ఎమ్మెల్యేల పాత్ర ఉండడంతో అర్హులైన పేదలకు ఆ పథకం అందకుండా తమ అనుచరులకు ఇస్తున్నారని ఆమె ఆరోపించారు. దీంతో దొంగలకే మళ్ళీ తాళాలు కట్టబెట్టాడని విమర్శించారు.తక్షణమే దళిత బంధు ఎంపిక ప్రక్రియలో ఎమ్మెల్యేల భాగస్వామ్యాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎవరెంత తిన్నారో అన్ని లెక్కలు ఉన్నాయని అన్నారు. నియోజక వర్గానికి 11 వందల మంది అంటే. ఒక్కో ఎమ్మెల్యే సగం కమీషన్లు తిన్నా 55 కోట్లు అని అన్నారు. 100 నియోజక వర్గాల లెక్కలు కడితే 6 వేల కోట్లు.దళిత బిడ్డల పేరు చెప్పి ఎన్నికల వేళ ఎమ్మెల్యేలకు దొచిపెట్టే కుట్ర అని తెలియజేశారు. కమీషన్లు కొట్టండి..ఎన్నికల్లో ఖర్చు పెట్టండి..ఇదే దొర ఎమ్మెల్యేలకు ఇచ్చిన బంపర్ ఆఫర్ అని స్థానిక నేతలు అన్నారు. సాక్ష్యాధారాలు బయట పెట్టినా.. దొర తీసుకున్న చర్యలు శూన్యం. కమీషన్ల కహానీ బయట పెడితే..దొర అవినీతిపై ఎమ్మెల్యేలే తిరగబడతరని భయం పట్టుకుందని హెద్దేవా చేశారు. ఆర్థికంగా వెనుక బడిన దళిత బిడ్డలకు పూర్తిస్థాయి పరిహారం అందాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# ట్రోల్ చేయకండి ప్లీజ్

## డ్రగ్స్ కేసుతో నాకు సంబంధం లేదు

మా ఫ్యామిలీ పరువు తీయొద్దు

మా పిల్లల భవిష్యత్ నాశనం చేయొద్దు : నటి సురేఖావాణి

**విశాలభారతి - హైదరాబాద్ :** ముందు అషురెడ్డి, తర్వాత నటి జ్యోతి... ఇప్పుడు సురేఖా వాణి ఒక్కొక్కరూ సోషల్ మీడియా వేదికగా తమ మీద వచ్చిన ఆరోపణలను ఖండిస్తున్నారు. డ్రగ్స్ కేసుతో తమకు ఏ విధమైన సంబంధం లేదని స్పష్టం చేస్తున్నారు. సురేఖా వాణి సైతం ఓ వీడియో విడుదల చేశారు.

**మాకు ఎటువంటి సంబంధం లేదు!**

ఈ నెల 13వ తేదీన నిర్మాత కేపీ చౌదరి అలియాస్ కృష్ణప్రసాద్ చౌదరిని సైబరాబాద్ కమిషనరేట్ పోలీసులు అరెస్ట్ చేశారు. తొలుత ఆయన డ్రగ్స్ వాడుతున్నారనే అనుమానంతో దాడులు చేయగా... తెలుగు చలన చిత్ర పరిశ్రమలో కొంత మందికి తాను డ్రగ్స్ సరఫరా

మిగతా 2లో



# డ్రగ్స్ ఎక్కువగా తీసుకునేది అమ్మాయిలే

**సీపీ సీవీ ఆనంద్ సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్-, విశాల భారతి:** డ్రగ్స్ తీసుకున్న వారిలో ఎక్కువ మంది అమ్మాయిలే ఉన్నారని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన...డ్రగ్స్‌కి అలవాటుపడ్డ అమ్మాయిలకి కౌన్సెలింగ్ ఇస్తున్నామన్నారు. వాళ్లను సాధారణ జీవితానికి అలవాటుపడేలా చేస్తున్నామని సీపీ తెలిపారు. కోవిడ్ సమయంలో చాలా మంది గంజాయి, డ్రగ్స్‌కి అలవాటుపడ్డారని సీవీ ఆనంద్ పేర్కొన్నారు. దేశంలో 11.5 కోట్ల మంది డ్రగ్స్‌కు అలవాటుపడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీగా మార్చడానికి నార్కోటిక్ బ్యూరోను ఏర్పాటు చేస్తామని సీవీ ఆనంద్ చెప్పారు. కాగా.. ప్రస్తుతం మరోసారి టాలీవుడ్ డ్రగ్స్ కలకలం చెలరేగింది. కేపీ చౌదరి అనే నిర్మాత డ్రగ్స్ విక్రయిస్తూ కొన్నిరోజుల క్రితం అరెస్ట్ అయ్యారు. నిర్మాత కేపీ చౌదరి డ్రగ్స్ కేసులో అరెస్ట్ అయిన తర్వాత చోటుచేసుకుంటున్న పరిణామాలు టాలీవుడ్‌లో కలకలం రేపుతుంది. కేపీ చౌదరి కస్టడీ రిపోర్టులో పోలీసులు కీలక విషయాలను ప్రస్తావించారు. పోలీసుల విచారణలో 12 మందికి తాను డ్రగ్స్ సరఫరా చేసినట్లు కేపీ చౌదరి ఒప్పుకున్నట్లు పేర్కొన్నారు. 11 అనుమానాస్పద లావాదేవీలు గుర్తించినట్లు తెలిపారు. రఘు తేజ, సనా మిశ్రా, సుశాంత్ రెడ్డి, నితినేశ్, బెజవాడ భరత్, శ్వేత, ఠాగూర్ ప్రసాద్ తదితరులు తన వద్ద నుంచి డ్రగ్స్ కొనుగులో చేసినట్టుగా కేపీ చౌదరి చెప్పినట్టుగా కస్టడీ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. అయితే వీరితో కేపీ చౌదరి.. చాలా కాల్స్ మాట్లాడినట్టుగా పోలీసులు గుర్తించారు. అషూరెడ్డి, సురేఖా వాణిలతో పాటు మరికొందరితో కేపీ చౌదరి వందల కాల్స్ మాట్లాడినట్లు కస్టడీ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు.

## వివాదాస్పద స్థలాన్ని ప్రజలకిచ్చేస్తా మున్సిపాలిటీకి రాసిస్తున్నా

**ముత్తిరెడ్డి కూతురు తుల్జా భవాని సంచలన నిర్ణయం**



**హైదరాబాద్ - విశాలభారతి :** జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి వ్యతిరేకంగా ఓ స్థలం విషయంలో పోరాటం చేస్తున్న ఆమె కుమార్తె మరోసారి మీడియా ముందుకు వచ్చారు. సిద్ధిపేట జిల్లా చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దచెరువు మత్తడి కింది స్థలం.. తన తండ్రి తన పేరుపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. ఈ మేరకు ముత్తిరెడ్డి కుమార్తె తుల్జా భవానీ రెడ్డి ఆదివారం మీడియా ముందుకు వచ్చారు. ఆ స్థలాన్ని తిరిగి

మిగతా 2లో

### ఉద్యమ స్ఫూర్తితో

# మళ్లీ కొట్లాడాల్సిందే

**టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం**



**హైదరాబాద్-, విశాల భారతి:** రాష్ట్రంలో రాజకీయ మార్పు కోసం, ప్రజలు కోరుకున్న తెలంగాణ రావాలంటే అప్పటి ఉద్యమ స్ఫూర్తితో అందరూ ఏకమై మళ్లీ కొట్లాడాలని టీజేఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరాం వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్టం ప్రజాపోరాటాలు, అమరుల త్యాగాలతోనే తెలంగాణ వచ్చిందని పేర్కొన్నారు . ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ సమాఖ్య ఆధ్వర్యంలో కరుణాకర్ దేశాయ్ నిర్వహించిన "త్యాగం ఎవరిది భోగం ఎవరిది " అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ పని అయిపోయిందని, జారుడు బండ మీద జారుతున్నాడని త్వరలో బురద గుంటలో పడబోతున్నాడని జోస్యం చెప్పారు . తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్స వాల్లో చెప్పిన అబద్ధాలపై ఎన్నికలు వచ్చే దాకా కొట్లాడాలని పిలుపునిచ్చా రు. ఈ తొమ్మిదేళ్లలో కేసీఆర్ పెద్దోళ్ళను మరింత పెద్దగా చేసిండని, పేదోళ్ల పొట్ట కొట్టాడని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని సహజ వనరులను అన్నిటిని దోపిడీ చేస్తోందని ఆరోపించారు దేశంలోనే ఇంత దోపిడీ చేసిన పార్టీ లేదన్నారు. జీవో 111 రద్దే ఇందుకు ఒక ఉదాహరణ అని అన్నారు . ధరణిని అడ్డం పెట్టుకుని భూములు కొల్లగొట్టారన్నారని కాళేశ్వరం రీ ఇంజినీరింగ్ పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్న ఘనత బీఆర్ఎస్ కే దక్కుతుందన్నారు.

### హస్తినాలో రంజుగా తెలంగాణ

# రాజకీయం..!

**మొదటి పేజీ తరువాయి**

స్తబ్దుగా ఉన్న బీజేపీ ఒక్కసారిగా కుదుపువచ్చింది. ఆపార్టీ ప్రెసిడెంట్ జేపీ నడ్డా నాగర్ కర్నూల్ లో నిర్వహించిన నవ సంకల్ప సభ సక్సెస్ కావడంతో అది బీజేపీ శ్రేణుల్లో జోష్ నిప్పింది. ఆయన చేసిన వ్యాఖ్యలు కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపాయి. మరోవైపు పార్టీ రాష్ట్ర నాయకత్వంపై అసంతృప్తితో ఉన్న ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో సమావేశమయ్యారు. పార్టీకి తాము చెప్పాల్సిదంగా చెప్పామని ఆ తర్వాత చెప్పినా.. వాళ్ల మొఖల్లో సంతోషం లేదు. ఇదిలా ఉంటే పార్టీ అధిష్టానం అంతా చూసుకుంటుందని బండి సుతిమెత్తని వ్యాఖ్యలు పరిస్థితి సద్దుమణగలేదని సంకేతాలను ఇస్తోంది. తెలంగాణ రాజకీయాలు, తాజా పరిణామాల పై కేటీఆర్ బీజేపీ అగ్రనేతలతో చర్చించినట్లు కాంగ్రెస్ ఆరోపణలతో విరుచుకుపడింది. బిఆర్ఎస్ మంత్రి కెటిఆర్ కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, హర్దీప్ సింగ్ పూరి, పీయూష్‌గోయల్‌లను ఒకేసారి కల్వడంపై అనేక ప్రశ్నలను సంధించారు రేవంత్ రెడ్డి. లెక్కలు సరిచూసుకునేందుకే కేటీఆర్ ఢిల్లీ వెళ్లారని, ఈడీ రైడ్స్ లో సీజ్ అయిన డబ్బును విడిపించుకునేందుకే వాళ్ల భేటీ అని విమర్శలు చేసారు. ఇదే సమయంలో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని వార్తల్లో నిలిచారు. అయితే కేంద్ర మంత్రులు కేటీఆర్ కేంద్రమంత్రులతో భేటీ కావడాన్ని రాజకీయ కోణంలో చూడవద్దని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ రేవంత్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇవ్వడం కూడా అనేక సందేహాలను పెంచింది. ఇదిలా ఉంటే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఏఐసీసీ నేతలతో సమావేశం కానున్నారు. జూన్ 26న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్, ఇతర కాంగ్రెస్ నేతలతో కలిసి ఢిల్లీ వెళ్లనున్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కలవనున్నట్లు సమాచారం. వచ్చే నెలలో వీరు కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉందని జోరుగా ప్రచారం సాగుతోంది. మరోవైపు తెలంగాణ వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు షర్మిల కూడా ఆమె పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసే అవకాశం ఉందనే ప్రచారం కూడా ఉంది.

### వివాదాస్పద స్థలాన్ని ప్రజలకిచ్చేస్తా

# మున్సిపాలిటీకి రాసిస్తున్నా

**ముత్తిరెడ్డి కూతురు తుల్జా భవాని సంచలన నిర్ణయం**

**మొదటి పేజీ తరువాయి**

మున్సిపాలిటీకి అప్పగిస్తానని ఆమె తేల్చి చెప్పారు. తండ్రి తరపున క్షమాపణలు కోరిన భవాని సదరు స్థలాన్ని కోర్టు ద్వారా చేర్యాల మున్సిపాలిటీకి అప్పగిస్తామని భవానీ ప్రకటించారు. తన తండ్రి ఎమ్మెల్యేగా ఉంటూ ఇలాంటి అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేయడం తప్పు అని నిర్ద్వంద్వంగా తేల్చి చెప్పారు. తన తండ్రి తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాకముందే తన తండ్రికి రూ.వెయ్యి కోట్ల ఆస్తులు ఉన్నాయని చెప్పారు. అలాంటి ఆయన ఈ పని చేయకుండా ఉండాల్సిందని అన్నారు. నా తండ్రి ఊరి భూమి కబ్జా చేసి నా పేరున రిజిస్ట్రేషన్ చేసినందుకు నేను చేర్యాల ప్రజలకు క్షమాపణ కోరుతున్నానని అన్నారు. అంతేకాక, క్షమాపణ కోరుతూ ఉన్నట్లుగా రాసిన ఒక బోర్డును కూడా ఆ స్థలంలో పాతించారు. చేర్యాల పెద్ద చెరువు మత్తడి దగ్గర తన పేరున రిజిస్ట్రేషన్ చేసిన స్థలంలోనే భవానీ మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు. ఆ

# ట్రోల్ చేయకండి ప్లీజ్

**మొదటి పేజీ తరువాయి**

చేసినట్లు చౌదరి వెల్లడించినట్లు సమాచారం. పోలీసుల విచారణలో కొంత మంది నటీమణులతో వందల సార్లు కేపీ ఫోన్ మాట్లాడినట్లు గురించారని వార్తలు వచ్చాయి. అషు రెడ్డి, నటి జ్యోతి, ప్రముఖ ఆర్టిస్ట్ సురేఖా వాణి నంబర్లు కేపీ చౌదరి ఫోనులో ఉన్నాయని, వాళ్లతో ఆయన వందల సార్లు మాట్లాడారని బలంగా వినబడుతోంది. ముఖ్యంగా గోవాలో కేపీ చౌదరి పార్టీలకు కుమార్తెతో సహా సురేఖా వాణి వెళ్లారని సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి. దాంతో సురేఖా వాణి వివరణ ఇచ్చారు. ''హలో అండీ... అందరికీ నమస్కారం! గత కొంత కాలంగా మాపై వస్తున్న ఆరోపణలకు, మాకు ఎటువంటి సంబంధం లేదు. దయ ఉంచి మాపై ఆరోపణలు చేయడం ఆపేయండి! మీరు చేస్తున్న ఆరోపణల వల్ల మా కెరీర్, మా ఫ్యూచర్, మా పిల్లల కెరీర్, కుటుంబాలు, ఆరోగ్యం... అన్నిరకాలుగా చాలా



ఎఫెక్ట్ అవుతున్నాయి. దయచేసి అర్థం చేసుకోండి'' అని సురేఖా వాణి వీడియో విడుదల చేశారు. అందులో ఎక్కడ కేపీ చౌదరి పేరు ప్రస్తావించలేదు. కేసుతో సంబంధం లేదని, ఆయన పేరు తీయడం కూడా ఇష్టం లేదని ఆమె పరోక్షంగా చెప్పినట్లు అయ్యింది.



# మన మార్కెట్ పరిమాణం ఎంత?

వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో అదే స్థాయిలో స్థిరాస్తి కార్యకలాపాలు జరుగుతున్నాయా? ఇతర నగరాలతో పోలిస్తే మనం ఎక్కడ ఉన్నాం? మన నిర్మాణాల పరిమాణం ఎంత? రాష్ట్రవ్యాప్తంగా సగటున ఏటా లక్ష కోట్ల విలువైన ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, స్థలాలు, భూముల లావాదేవీలు జరుగుతున్నాయి. ఇళ్లతో పోలిస్తే భూ లావాదేవీల వాటానే ఇందులో అధికంగా ఉంటోంది. దేశంలోని ఇతర మెట్రో నగరాల్లో ఇందుకు భిన్నంగా ఇళ్ల నిర్మాణాల వాటా ఎక్కువగా ఉంటోంది. రియల్ ఎస్టేట్‌లో ప్రధానంగా నిర్మాణ సంస్థలు ఎక్కువగా గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, మాల్స్ నిర్మిస్తుంటాయి. ఈ జాబితాలోకి వేర్‌హౌసింగ్, డాటాసెంటర్లు ఇలా ఒక్కోటి వచ్చి చేరుతున్నాయి. గృహ నిర్మాణ పరంగా వ్యవస్థీకృత రంగంలో హైదరాబాద్ వాటా చాలా స్వల్పంగా ఉంది.

వేర్‌హౌసింగ్‌లో : సరుకు నిల్వ, ఈకామర్స్ సంస్థల కోసం నిర్మించే వేర్‌హౌసింగ్ లీజింగ్‌లో ముంబయి ముందువరసలో ఉంది. ఇక్కడ గత ఆర్థిక సంవత్సరంలో 9.5 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో లీజింగ్ ఒప్పందాలు కుదిరాయని నైట్ ఫ్రాంక్ ఇండియా తెలిపింది. దిల్లీలో 8.6, బెంగళూరులో 7.4, పుణెలో 7.4 మి.చ.అ. లావాదేవీలు జరిగాయి. హైదరాబాద్ 5.1 మి.చ.అ.తో ఐదో స్థానంలో నిలిచింది.

కొత్త ఇళ్ల నిర్మాణపరంగా దిల్లీ, ముంబయి, బెంగళూరు నగరాలు మన నగరం అందుకోనంత ఎత్తులో ఉన్నాయి. ఏటా ఆయా నగరాల్లో నిర్మిస్తున్న ఇళ్లు లక్షపైనే ఉంటున్నాయి. అనరాక్ సంస్థ వెల్లడించిన డాటా ప్రకారం ఈ ఏడాది దిల్లీ రాజధాని ప్రాంతంలో 1.70 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తిచేయబోతున్నారని తెలిపింది. ముంబయిలో యూనిట్ల సంఖ్య 1.31 లక్షలుగా ఉంది. పుణెలో 98,400 ఇళ్లు, బెంగళూరులో 80,100 ఇళ్లు పూర్తిచేయబోతున్నారట. హైదరాబాద్‌కు వచ్చేసరికి 23,800 మాత్రమే బిల్డర్లు పూర్తిచేయబోతున్నట్లు తెలిపింది. ఆయా నగరాలతో పోలిస్తే మనం ఎంతోదూరంలో ఉన్నాం. మన దగ్గర వ్యవస్థీకృత రంగంలోనూ ఇంత కంటే ఎక్కువ ఇళ్ల నిర్మాణం జరుగుతుంది. ఈ రెండూ కలిపినా కూడా ఆయా నగరాల్లో నిర్మించే ఇళ్ల సంఖ్యకు దరిదాపుల్లో కూడా లేము. రిజిస్ట్రేషన్ అయిన ఇళ్లను పరిగణనలోకి తీసుకుంటే 202223 ఆర్థిక సంవత్సరంలో 67,157 ఇళ్ల లావాదేవీలు జరిగాయి. ఇందులో కొత్తవి 50వేల వరకు ఉంటాయి.

ప్రీమియం, బడ్జెట్ ఆవాసాలతో పాటు అందుబాటు ధరల్లో ఇళ్ల నిర్మాణం చేపడితే మన మార్కెట్ కూడా ఆయా నగరాలకు దరిదాపుల్లో ఉంటుందని ఒక రియల్టర్ అన్నారు. కొన్ని వర్గాలు ఇళ్లు కొనగలిగే ధరల్లో ఇళ్లు లేవని..వీరిని కూడా దృష్టిలో పెట్టుకుని నిర్మించాలని సూచించారు. ఇందుకు కావాలంటే ప్రభుత్వ తోడ్పాటు తీసుకోవాలని అన్నారు.

**కార్యాలయాల్లో**


దేశంలోని ఎనిమిది అగ్ర నగరాల్లో ఈ ఏడాది తొలి త్రైమాసికంలో కార్యాలయాల గ్రాస్ లీజింగ్ 12.8 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైంది. గత రెండేళ్లతో పోలిస్తే ఇది ఎక్కువని జేఎల్‌ఎల్ సంస్థ తెలిపింది. హైదరాబాద్‌కు కొత్త సంస్థల రాక, ఐటీ కంపెనీల విస్తరణతో కార్యాలయాల లీజింగ్‌లో కొంత మెరుగ్గానే ఉన్నా.. దిల్లీ, బెంగళూరు, పుణె ఆధిపత్యం కొనసాగుతోంది. పూర్తి చేసుకున్న కొత్త కార్యాలయాల పరంగా బెంగళూరు, దిల్లీ, పుణె ముందున్నాయి. పెద్ద ఒప్పందాలు ఎక్కువగా ఇక్కడే జరిగాయి.

లక్ష అంతకంటే ఎక్కువ చదరపు అడుగుల లీజింగ్ కార్యకలాపాల్లో బెంగళూరు 76 శాతంతో మొదటి స్థానంలో ఉంటే హైదరాబాద్ 46 శాతంతో రెండో స్థానంలో నిలిచింది.

ఫ్లెక్సీ ఆఫీసు స్పేస్‌లో సీట్ల పరంగా చూస్తే మొత్తం లీజింగ్‌లో బెంగళూరు వాటా 30 శాతంతో అగ్ర స్థానంలో ఉండగా.. దిల్లీ, పుణె, ముంబయి, చెన్నై తర్వాత హైదరాబాద్ 4.3 శాతంతో ఆరో స్థానంలో నిలిచింది.

ఈ విభాగంలో అప్పుడప్పుడు హైదరాబాద్ ముందు వరసలోకి వస్తున్నా.. అది ఆ ఏడాదికే పరిమితం అవుతోంది. తీవ్ర హెచ్చుతగ్గులు ఉంటున్నాయి. కార్యాలయాల నిర్మాణాలు, లీజింగ్‌లో ఇప్పటికీ ముంబయి, బెంగళూరు నగరాలదే ఆధిపత్యం కనిపిస్తుంది.

201723 వరకు ఐదేళ్ల వృద్ధిలోనూ ముంబయి, బెంగళూరు తర్వాత హైదరాబాద్ నిలిచింది.



### ముస్ముందు ఆ స్థాయికి...

**ఆయా నగరాలు జనాభా పరంగా చాలా పెద్దవి. ఇప్పటికే అభివృద్ధి చెందిన నగరాలుగా స్థిరపడ్డాయి. మనది ఇప్పడిప్పడే అభివృద్ధి చెందుతూ వాటితో పోటీ పడుతోంది. రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు ఆయా నగరాల్లో ఎన్నో ఏళ్ల క్రితమే మొదలయ్యాయి. అపార్ట్‌మెంట్లనే కూల్చి ఇప్పడు దెవలప్‌మెంట్‌కు ఇస్తున్నారంటే అర్థం చేసుకోవచ్చు. మన దగ్గర ఇప్పడిప్పడే అపార్ట్‌మెంట్లు, ఆకాశహర్మ్యాలు విస్తరిస్తున్నాయి. కాబట్టే మన మార్కెట్ వాటి కంటే తక్కువ అని ఒక స్థిరాస్తి ప్రముఖుడు అన్నారు. మౌలిక వసతుల పరంగా ఆయా నగరాల కంటే మనం ముందున్నామని.. భవిష్యత్తుల్లో ఆయా వాటిని దాటుతామని అన్నారు. అప్పటికే ఇక్కడివారి కొనుగోలు శక్తి పెరుగుతుందని విశ్లేషించారు. పదేళ్ల క్రితం సిటీలో ఆకాశహర్మ్యాలు అనేవి ఒకటి అరా ఉండేవని.. ఇప్పడు పెద్ద సంఖ్యలో రావడానికి ప్రధాన కారణం కొనుగోలు శక్తి పెరగడమే అని అన్నారు.**

# బ్రౌజింగ్ భద్రం


ఇంటర్నెట్ బ్రౌజింగ్ రోజువారీ పనయ్యింది. ఈ నేపథ్యంలో సురక్షితకూ ప్రాధాన్యం పెరిగింది. బలమైన పాస్‌వర్డ్‌లను సృష్టించుకోవటం, వాటిని కనిపెట్టుకొని ఉండటం.. వెబ్ యాక్టివిటీని ట్రాకర్ల కంట పడకుండా చూసుకోవటం.. ఈమెయిల్ స్పామ్‌లను తప్పించుకోవటం.. ఫైళ్లు, వ్యక్తిగత సమాచారాన్ని రక్షించుకోవటం నిత్యకృత్యంగా మారాయి. చూడటానికిది పెద్ద పనిగానే అనిపించొచ్చు. కానీ కొన్ని జాగ్రత్తలు పాటిస్తే తేలికగానే బ్రౌజింగ్‌ను భద్రం చేసుకోవచ్చు.

**ఎప్పుడైనా HTTPS:// వాడాలి**

చాలా వెబ్‌సైట్లు హైపర్‌టెక్స్ట్ ట్రాన్స్‌ఫర్ ప్రొటోకాల్ సెక్యూర్ (హెచ్‌టీటీపీఎస్) కనెక్షన్‌ను అందిస్తాయి. హెచ్‌టీటీపీ కనెక్షన్‌తో పోలిస్తే ఇది చాలా సురక్షితం. బ్రౌజర్‌తో మన కనెక్షన్‌ను ఎన్‌క్రిప్ట్ చేయటానికి హెచ్‌టీటీపీఎస్‌ను రూపొందించారు. వెబ్‌సైట్‌లో ఇది డిఫాల్ట్‌గా లేనట్టయితే ప్రమాదం పొంచి ఉన్నట్టే. కాబట్టి వెబ్ చిరునామా ముందు హెచ్‌టీటీపీఎస్ ఉందేమో నిర్ధరించుకోవాలి. దీనికి తేలికైన మార్గం వెబ్ చిరునామా పక్కన చిన్న గడియారం గుర్తుంటే సురక్షితమనే అనుకోవచ్చు.

**పొట్టి యూఆర్ఎల్‌ను విస్తరించాలి**

పొట్టి యూఆర్ఎల్స్ అన్నివేళలా విశ్వసనీయమైనవి కాకపోవచ్చు. కాబట్టి వీటిని క్లిక్ చేసే ముందు అప్రమత్తంగా ఉండాలి. కావాలంటే చెక్‌షార్ట్ యూఆర్ఎల్ వంటి వెబ్ యాప్‌ల సాయం తీసుకోవచ్చు. పొట్టి యూఆర్ఎల్‌ను వీటిల్లో కాపీ చేస్తే పొడుగు యూఆర్ఎల్ కనిపిస్తుంది. అన్‌షార్టెన్ వంటి బ్రౌజర్ ఎక్స్‌టెన్షన్ల సాయమూ తీసుకోవచ్చు. లింక్‌ను యాక్సెస్ చేయటానికి ముందు స్క్రీన్ షాట్ తీసుకోవటమూ మంచిదే.



**క్లిక్ చేసే ముందు నిశితంగా..**

ఇంటర్నెట్‌లో వెతుకుతున్నప్పుడు ఏం జరుగుతుందో ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి. ఏవో ఆసక్తికరమైన లింక్‌లు కుప్పలు తెప్పలుగా కనిపిస్తాయి. వాటి చూడగానే క్లిక్ చేస్తాం. ఇలాంటి ఉత్సుకతే చిక్కుల్లో పడేస్తుంది. ఎందుకంటే అది వైరస్‌తో కూడిన డౌన్‌లోడ్ అయ్యుండొచ్చు. నకిలీ వెబ్‌సైట్ కావొచ్చు. లేదూ ఫిషింగ్ కోసమే ప్రత్యేకంగా రూపొందించింది అయ్యుండొచ్చు. అందువల్ల క్లిక్ చేసే ముందు లింకులను నిశితంగా గమనించటం ఎంతైనా మంచిది. బ్రౌజర్ స్టేటస్ బార్‌ను చూస్తే లింకు వెనకాల దాగిన యూఆర్ఎల్ కనిపిస్తుంది. దేన్ని క్లిక్ చేస్తున్నామో తెలిసిపోతుంది. కావాలనుకుంటే వెబ్ ఆఫ్ ట్రస్ట్ వంటి ఎక్స్‌టెన్షన్ల సాయం తీసుకోవచ్చు. ఇలాంటి ఎక్స్‌టెన్షన్లు స్కోర్ల రూపంలో వెబ్‌సైట్ విశ్వసనీయతను తెలియజేస్తాయి. దీంతో అది సురక్షితమో, కాదో ఇట్టే తెలిసిపోతుంది. 'మీ కంప్యూటర్ ప్రమాదంలో పడింది, వైరస్‌లతో నిండిపోయింది. ఫలానా క్లీనర్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి లేదా అన్నింటినీ పరిష్కరించుకోండి' అంటూ కనిపించే ప్రకటనలను నమ్మొద్దు. సామాజిక వేదికల యాప్‌లు, వెబ్‌సైట్లలో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకునేటప్పుడూ జాగ్రత్త పాటించాలి. చిన్న పొరపాటైనా పెద్ద నష్టం కలిగించొచ్చు. ఇంటి లొకేషన్, ప్రయాణ గమ్యం, క్రెడిట్ కార్డు నంబరు వంటి వాటిని బహిరంగా ప్రకటించుకుంటే ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్టే.

**బ్రౌజర్ అప్‌టుడేట్**


బ్రౌజర్‌ను అప్‌డేట్ చేసినప్పుడు కొత్త ఫీచర్లు, బగ్ ఫిక్సెస్ అందటమే కాదు.. భద్రత లోపాలు, మాల్వేర్ల నుంచీ రక్షణ లభిస్తుంది. ప్రతి కొత్త అప్‌డేట్‌తో సెక్యూరిటీ ఫిక్సెస్ కూడా లభిస్తాయి. కాబట్టి ఎప్పటికప్పుడు బ్రౌజర్‌ను తాజా వర్షన్‌కు అప్‌డేట్ చేస్తుండాలి.

### వేరే కంప్యూటర్ల మీద ఇన్‌కాగ్నిటో పద్ధతి

**ఎక్కువమంది వాడే కంప్యూటర్ మీద ఏదైనా సమాచారాన్ని వెతుకుతున్నప్పడో, స్నేహితుడి పీసీలో ఈమెయిల్‌ను చెక్ చేస్తున్నప్పడో బ్రౌజర్‌ను ప్రైవేట్ మోడ్ లేదా ఇన్‌కాగ్నిటో మోడ్‌ను ఎంచుకోవటం మంచిది. ప్రైవేట్ మోడ్‌లో బ్రౌజింగ్ చేసినప్పడు దాని హిస్టరీ కంప్యూటర్‌లో సేవ్ కావు. కాపోతే డౌన్‌లోడ్ చేసినవి సేవ్ అవుతాయి. అయితే ప్రైవేట్ మోడ్‌లో బ్రౌజింగ్ చేసినప్పటికీ ట్రాక్ చేసే అవకాశముందని మరవరాదు. సొంత కంప్యూటర్‌లోనూ వస్తువుల ధరలు తెలుసుకునేటప్పడు, వెబ్‌సైట్‌లో రెండో ఖాతాతో లాగిన్ అయ్యేటప్పడు, సర్‌ప్రైజ్ గిఫ్ట్‌లను కొనేటప్పడు ఇన్‌కాగ్నిటో మోడ్‌ను ఉపయోగించటం మంచిది. మన కంప్యూటర్‌ను వేరేవారికి ఇస్తున్నప్పడు గెస్ట్ ప్రొఫైల్‌ను క్రియేట్ చేసుకోవటమూ మేలే. దీంతో గెస్ట్ యూజర్‌కు కొన్ని పరిమితులే లభిస్తాయి.**

# ట్రూకాలర్‌తో కాల్ రికార్డింగ్

ఫోన్ చేసేవారి పేరును చూపించటంతో ఆకట్టుకున్న ట్రూకాలర్ కొత్తగా కాల్ రికార్డింగ్ ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ పరికరాలు రెండింటిలోనూ ఇది పనిస్తుంది. కాకపోతే ట్రూకాలర్ ప్రీమియం చందాదారులకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ప్రస్తుతం చాలా ఫోన్లు కాల్ రికార్డింగ్ ఫీచర్‌తో వస్తున్నాయి. కానీ కొన్ని స్మార్ట్‌ఫోన్లు దీనికి అనుమతించటం లేదు. ఇలాంటి ఫోన్లు గలవారికి ట్రూకాలర్ ఫీచర్ బాగా ఉపయోగపడుతుంది. ఆండ్రాయిడ్ ఫోన్లలో దీన్ని వాడుకోవటం తేలికే. ట్రూకాలర్ డైలర్‌లోనే రికార్డింగ్ బటన్ కనిపిస్తుంది. వేరే డైలర్‌ను వాడుతున్నట్టయితే కాల్ మాట్లాడుతున్నప్పుడు రికార్డింగ్ బటన్ తేలుతూ కనిపిస్తుంది. యాపిల్ షరతుల మూలంగా ఐఓఎస్ పరికరాల్లో దీన్ని వాడుకునే ప్రక్రియ కాస్త భిన్నంగా ఉంటుంది. ఐఫోన్లలో కాల్ రికార్డింగ్‌ను యాక్టివేట్ చేసుకోవటానికి ట్రూకాలర్ కలిగుండటంతో పాటు రికార్డింగ్ లైన్ నంబరుకు డయల్ చేయాల్సి ఉంటుంది. అనంతరం కాల్‌ను యాడ్ చేసి, ఈ రెండింటినీ మెర్జ్ చేస్తే రికార్డు అవుతుంది. కాల్ ముగిశాక రికార్డింగ్‌తో కూడిన ఫైల్ ఫోన్‌కు అందుతుంది. ఇన్‌కమింగ్ కాల్స్‌కూ ఇదే వర్తిస్తుంది. నిజానికి ఆండ్రాయిడ్ ఫోన్ల కోసం ట్రూకాలర్ 2018లోనే కాల్ రికార్డింగ్ ఫీచర్‌ను తీసుకొచ్చింది. గూగుల్‌తో కొన్ని చిక్కులు ఎదురవ్వటంతో విరమించుకుంది. ఇప్పుడు కొత్తగా మరోసారి ప్రవేశపెట్టింది. దీన్ని తొలిసారి అమెరికాలోని చందాదారులకే అందుబాటులోకి తెచ్చింది. త్వరలో మనదేశానికీ విస్తరించాలని భావిస్తోంది. ట్రూకాలర్ కాల్ రికార్డింగ్ కోసం నెలకు రూ.79 చెల్లించాల్సి ఉంటుంది. అదే ఏడాదికైతే రూ.549 కట్టాలి.



విశాల భారతి
vishalabharati
Telugu Daily
సోమవారం, హైదరాబాద్ 26 జూన్ 2023

# మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సవాలుకు సిద్ధం

- బాల్కొండ ప్రజలకు నిజానిజాలు తెలియాలి
- మీరు కట్టిన చెక్ డ్యాంల మీద కూర్చుండి చర్చిద్దాం రండి
- టెండర్ లేకుండా వంద కోట్ల రూపాయల కాంటాక్టు ఇచ్చే హక్కు మంత్రికి ఎక్కడిది
- ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్




**బాల్కొండ - విశాలభారతి** 2014 నుండి ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులు ఏవిధంగా ఉన్నాయో,2014కు ముందు జరిగిన అభివృద్ధి పనులు ఏవిధంగా ఉన్నాయో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కళ్ళతో చూసి ఆత్మ సాక్షిగా మాట్లాడాలని ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం మోర్తాడ్ మండల కేంద్రంలో ముత్యాల సునీల్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల నిర్మాణం నాశిరకంగా చేపడుతున్నారని అందులో అవినీతి జరుగుతుందని నేను చూపెడితే,మంత్రి వేముల మాత్రం నేను అవినీతి చేసినట్టు నిరూపిస్తే వందకోట్ల రూపాయల కాంటాక్టు నేను చెప్పిన వారికి ఇస్తానని సవాలు చేశారని అసలు వంద కోట్ల కాంట్రాక్టు ఒక వ్యక్తికి ఇచ్చే హక్కు ప్రశాంత్ రెడ్డికి ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు.మంత్రి దౌర్జన్యంగా కాంటాక్టులు కట్టబెడుతున్నాడని ఒకే కాంట్రాక్టర్ కు కాంటాక్టులు ఇచ్చి ప్రజాధనాన్ని దోచుకుంటున్నాడని తెలిపారు.కాంటాక్టుల విషయంలో రౌడీయిజం జరుగుతుందని ఒకే కాంటాక్టర్ నియోజకవర్గంలో మొత్తం పనులు చేయాలని,ఒకవేళ కాదని ఎవరైనా వస్తే అతనికి బిల్లులు రావని తెలిపారు.మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సవాలుకు నేను సిద్ధమని చెప్పారు. నియోజకవర్గంలో ఎక్కడికైనా మంత్రి రావాలని నిన్న మొన్న పోసిన రోడ్లలో,డబుల్ బెడ్రుం నిర్మాణాలలో,చెక్ డ్యాంల నిర్మాణాలలో నాశిరకం పనులు చూపించడానికి నేను సిద్ధంగా ఉన్నానని మంత్రి తనతో పరిశీలనకు రావాలని సునీల్ మంత్రికి సవాల్ చేశారు.ఈ అన్ని పనులు ఒకే కాంటాక్టర్ కు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. నియోజకవర్గంలో చిన్న పిల్లవాడిని అడిగినా మంత్రికి ప్రతీ పనిలో కమిషన్లు ఉంటాయని చెబుతున్నారని అన్నారు.మంత్రి అసలు నియోజకవర్గంలో ఉండడని 2021 లో 57 రోజులు,2022 లో తన గ్రాఫ్ పడిపోతుందని తెలుసుకొని 79 రోజులు నామమాత్రంగా వచ్చి వెళ్ళారని,ఆయన ప్రజలను కలవరని ప్రజా సమస్యలు ఆయనకు తెలియవన్నారు.చెక్ డ్యాంలు కూలి భూములు నాశనం అయితే రైతుల గోడు పట్టించుకోలేదని సదరు కాంటాక్టర్ పై చర్యలెందుకు లేవన్నారు. నియోజకవర్గంలో గంజాయిని ప్రోత్సహించి, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని గంజాయిని అడ్డుకోకపోవడంలో ఉన్న కుట్ర ఏమిటో మంత్రి వివరించాలని అన్నారు.అభివృద్ధి మాటున దోపిడీ జరిగిందని ప్రజాకోర్టులో తాను చర్చకు సిద్ధంగా ఉన్నట్లు సునీల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సునీల్ సేన సభ్యులు పాల్గన్నారు.





## అధునాతన టెక్నాలజీతో
# కాకతీయ కాలువ మీద బ్రిడ్జిలు నిర్మిస్తున్నాం

**బాల్కొండ - విశాలభారతి** బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలం సోన్ పెట్ పోచంపాడ్ గ్రామాల మధ్య కాకతీయ కెనాల్ జీరో పాయింట్ వద్ద 1.24 కోట్ల వ్యయంతో,మెండోర దూద్ గాం వద్ద కాకతీయ కెనాల్ పై 1.38 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జ్ నిర్మాణ పనులను ఆదివారం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. అధునాతన టెక్నాలజీతో కాకతీయ కాలువ మీద ఈ బ్రిడ్జిలు నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. గతంలో ఈ ఒక్కో బ్రిడ్జ్ నిర్మాణం కోసం సుమారు 90 లక్షల వరకు మంజూరు చేశామని కానీ నీరు పారుతున్న సమయంలో సెంట్రింగ్ వేసి బ్రిడ్జిలు నిర్మించుకోవడం సాధ్యం కాలేదని అన్నారు. ఎండాకాలం సమయంలో కూడా బాల్కొండ నియోజకవర్గ రైతులు మక్క,సజ్జ, పసుపు,నువ్వులు లాంటి పంటలు వేస్తారని వాటికి కాకతీయ కెనాల్ నీళ్లు అవసరమని వివరించారు.కెనాల్ లో నీళ్ళు ఆపకుంటే బ్రిడ్జ్ ల నిర్మాణ పనులు సాగట్లేదు,నీళ్లు ఆపితే నియోజకవర్గ రైతులకు ఇబ్బంది అవుతుంది. బ్రిడ్జి నిర్మాణాల వల్ల నాలుగు గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుంది.దాని కోసం ఆలోచన చేస్తుండగా అధునాత టెక్నాలజీతో సెంట్రింగ్ లేకుండా భీమ్స్,స్లాబ్ వేసే అవకాశం ఉన్నదని ఇంజనీర్ అధికారులు దృష్టికి తెస్తే ఆ పద్ధతిలోనే చేద్దాం రైతులకు,ప్రజలకు ఎవరికి ఇబ్బంది లేకుండా బ్రిడ్జి ల నిర్మాణం పూర్తవుతుందని చర్చించామని వివరించారు.అందుకు అదనంగా నిధులు కావాలని అధికారులు అడిగారని, నాలుగు గ్రామాల ప్రజలు,బాల్కొండ రైతుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని సీఎం కేసిఆర్ కి పరిస్థితిని వివరించి అదనంగా మరో 50 లక్షలు మంజూరు చేశామని తెలిపారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్న ఈ బ్రిడ్జిల పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని ,నీటి విడుదలకు ఇబ్బంది లేకుండా మరో రెండు నెలల్లో పనులు పూర్తవుతాయని మంత్రి చెప్పారు. తన విజ్ఞప్తి మేరకు ప్రజలు,రైతుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని నూతన టెక్నాలజీతో బ్రిడ్జ్ నిర్మాణానికి సీఎం కేసిఆర్ అదనంగా నిధులు ఇచ్చారని, నాలుగు గ్రామాల ప్రజలు,బాల్కొండ నియోజకవర్గ రైతాంగం పక్షాన సీఎం కేసిఆర్ కి మంత్రి తన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు,మండల నాయకులు,రైతులు, ప్రజలు,బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా

**హుజూర్ నగర్ - విశాలభారతి :** వేపల మాదరం గ్రామానికి చెందిన ఖాసీం సాయబ్, సైదాబి ల పుత్రిక షాది వేడుకలో ముఖ్య అతిధిగా ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వధువు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కూతురి వివాహ వేడుకలో రఘున్న పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని కార్యకర్తలకు మీరు ఎపుడు అండగా నిలబడి కుటుంబ పెద్దగా మాకు సహకరించాలి అని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తనకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి మీ అందరికి అండగా ఉంటానని ఏ సమస్య వచ్చినా అన్ని విధాలుగా ఆదుకుంటానని అన్నారు. ప్రతి నిరుపేద ఆడబిడ్డ పెళ్ళికి 25,000 రూపాయలు తన స్వంతంగా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, ఓజో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

**చిట్యాల విశాలభారతి** వాసవి క్లబ్ లెజెండ్ చిట్యాల, వాసవి వనిత క్లబ్ చిట్యాల ఆధ్వర్యంలో ఆదివారం చిట్యాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే డాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం చిట్యాల శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పేదవారికి బియ్యం, చీరలు,దుప్పట్లను పంపిణీ చేశారు. అలాగే రిటైర్డ్ మిలటరీ కిరణ్ రెడ్డి, రైతు మెండే సైదులు, యోగ గురువు పున్న పాండులను సన్మానించారు. ఈ సందర్భంగా

వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ నంబూరి వెంకట పద్మజ, డైమండ్ స్టార్ గ్రంధి సత్య నాగ నరసింహారావు, రాయపూడి భవాని తదితరులు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో పాటు పేదవారికి ఆర్థిక సహాయం అందజేయడం వంటి కార్యక్రమాలు




చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వనమా వేంకటేశ్వర్లు, జిల్లా మహిళ అధ్యక్షురాలు పందిరి గీత, మండల అధ్యక్షుడు తెరటుపల్లి హనుమంతు, జిల్లా ఉపాధ్యక్షుడు బుస్సా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి లు షీలా సత్యనారాయణ, రంగా వెంకటేశ్వర్లు,బుద్ధ కృష్ణమూర్తి, పొలపెద్దయ్య, పోల బాసయ్య మండల మహిళ అధ్యక్షురాలు పోల ధనమ్మ, శీల అనిత,పోల సరోజ, మండల యువజన అధ్యక్షుడు కలకుంట్ల రవి, పట్టణ అధ్యక్షుడు వనమా ప్రవీణ్, పోలనవీన్ ల తో పాటు వాసవిక్లబ్ ట్రెసరర్ ఇమ్మడి వెంకన్న, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు వనమా హైమా అరుంధతీ వేంకటేశ్వర్లు, సెక్రెటరీ వనమా మౌనిక, ట్రెసరర్ పోల సరితా తదితరులు పాల్గొన్నారు.



# ఖబర్దార్ కౌశిక్ రెడ్డి

**పాలకుర్తి - విశాల భారతి :** తమ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ మాట్లాడిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పై చర్య తీసుకోవాలని ముదిరాజ్ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పాలకుర్తి మండలంలోని ఇరవెన్ను గ్రామంలో పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను ఊరేగింపుగా తీసుకొచ్చి గ్రామ చౌరస్తాలో దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కులాన్ని దూషిస్తూ మాట్లాడిన కౌశిక్ రెడ్డి ని ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలన్నారు. తమ కులం జోలికొస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ముదిరాజులకు ఎమ్మెల్సీ బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యువసేన రాష్ట్ర కార్యదర్శి కొంతం మహేష్ ముదిరాజ "ముదిరాజ్ మహాసభ పాలకుర్తి మండల కార్యదర్శి జి. ఎల్లస్వామి ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు కొంతం రాజయ్య గ్రామ కార్యదర్శులు ముదిరాజ్ కుల పెద్దలు రామచంద్రు అంజయ్య సోమయ్య సాయిలు యువకులు కొంతం రాజేష్ మహేష్ రవికృష్ణ సతీష్ అశోక్ సురేష్ పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**చిట్యాల - విశాలభారతి :** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారు జాతీయ రహదారి 65 పై గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి 1గంటల సమయంలో వెలిమినేడు గ్రామ శివారు లో గల హనుమాన్ గుడి సమీపములో గుర్తు తెలియని పురుషుడు వయస్సు సుమారు 55 సం.లు హైదరాబాద్ నుండి విజయవాడ వైపు నడుచుకుంటూ వెల్తున్న క్రమంలో సదరు వ్యక్తిని హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్ళే ఒక గుర్తు తెలియని వాహనం డీ కొట్టి వెళ్లిపోగా దానితో శరీరం నుజ్జు నుజ్జు అయి చనిపోయాడు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ ఇరుగు రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.



# నల్లగొండ పట్టణంలో పోలీసుల కార్డెన్ సెర్చ్

- బస్టాండ్ సమీపంలోని సతీష్ నగర్ లో ఏకకాలంలో దాడులు
- 32 మంది అనుమానితులు, 24 ద్విచక్ర వాహనాలు, 20 సెల్ ఫోన్లు స్వాధీనం

**నల్లగొండ విశాలభారతి** నల్లగొండ పట్టణంలో జిల్లా పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. నల్లగొండ పట్టణంలో ఆదివారం తెల్లవారుజామున జిల్లా యస్.పి అపూర్వ రావు ఆదేశాల మేరకు డిఎస్పి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. బస్టాండ్ సమీపంలోని సతీష్ నగర్ లో పోలీస్ అధికారులు తమ సిబ్బందితో కలిసి ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ సెర్చ్ లో గతంలో దొంగతనాలు చేసిన ఒక దొంగ, 32 మంది అనుమానితులను, అనుమతి పత్రాలు లేని 24 ద్విచక్ర వాహనాలు 20 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్, వన్ టౌన్, మహిళ పోలీస్ స్టేషన్ సీఐలు పీఎన్డీ ప్రసాద్, గోపి, ఆదిరెడ్డి, ఎస్సైలు ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కంచర్ల భాస్కర్ రెడ్డి, సంపత్, సైదులు, సందీప్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**చిట్యాల - విశాలభారతి :** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 1వార్డు శివనేనిగూడెం లో ఓపెన్ డ్రైనేజ్ నిర్మాణ పనులను మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటరెడ్డి మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణం పనుల్లో నాణ్యత పాటించాలని నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మేండే సైదులు ,బొబ్బిలి బిక్షం రెడ్డి, రుద్రవరం యాదయ్య, కన్నెబోయిన శ్రీశైలం ,బొబ్బిలి సుధాకర్ రెడ్డి,దాసరి నరసింహ, కన్నెబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జి ని సన్మానించిన బమ్మెర గ్రామస్తులు




**విశాల భారతి పాలకుర్తి** జనగామ జిల్లాపాలకుర్తి మండం బమ్మెర గ్రామంలోని మహాకవి బమ్మెర పోతన సమాధి వద్ద తెలంగాణా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పొనుగోటి నవీన్ రావు నివాళులు అర్పించారు.అదేవిధంగా గ్రామంలో ఏర్పాటు చేసిన అగ్రి లీగల్ సెల్ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం అక్కడ మొక్కలు నాటారు. గ్రామ సర్పంచ్ జలగం భూషణం శాలువాతో సన్మానించారు.వీరితో పాటు తెలంగాణా రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మెంబర్ సెక్రెటరీ ఎస్. గోవర్ధన్ రెడ్డి,రైతు చట్టాలు, విధానాలు డైరెక్టర్ ఎం సునీల్,నాల్సార్ వైస్ ఛాన్సలర్ ప్రో.శ్రీకృష్ణ దేవరావు,జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ జనగామ డి.రవీంద్ర శర్మ,జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రెటరీ సి.విక్రమ్,ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు,పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, పసునూరి నవీన్ కుమార్,

# కొంతం తేజస్వినికి కన్నీటి వీడ్కోలు'

**'బ్రాహ్మణపల్లిలో అంత్యక్రియలు పూర్తి'**

**తుర్కయంజాల్, విశాల భారతి:** ఈనెల 13న లండన్‌లో బ్రెజిల్ దేశస్థుడి చేతిలో దారుణహత్యకు గురైన తేజస్విని (27) అంత్యక్రియలు బ్రాహ్మణపల్లిలో ముగిశాయి. లండన్‌లో హత్యకు సంబంధించిన ఇన్వెస్టిగేషన్ ప్రక్రియ మొత్తం ముగిసిన తర్వాత ఆదివారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంది. అక్కడ నుంచి రోడ్డు మార్గాన బ్రాహ్మణపల్లికి తేజస్విని మృతదేహం చేరుకోగానే బంధువులు, గ్రామస్థులు గుండెలవిసేలా రోదించారు. రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు క్యామ మల్లేశ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు తేజస్విని మృతదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, మేమున్నామంటూ భరోసా కల్పించారు. ఘటన దురదృష్టకరమన్నారు. తేజస్విని భౌతికకాయానికి నివాళులర్పించినవారిలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రైతుబంధు జిల్లా చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ తుర్కయంజాల్ అధ్యక్షులు వేముల అమరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, నక్క శివలింగం గౌడ్, కొండ్రు మల్లేశ్, నాయకులు కొంతం యాదిరెడ్డి, కొంతం వెంకటరెడ్డి, సంపతీశ్వర్‌రెడ్డి, కొండ్రు శ్రీనివాస్, అశ్విని, మేతరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి..

**నడిగూడెం - విశాలభారతి :** ప్రగతిశీల యువజన సంఘం ( పివైఎల్ )తెలంగాణ రాష్ట్ర 8వ మహాసభలను విజయవంతం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం నాయకులు బాదె నాగరాజు కోరారు. ఆదివారం మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో పీ వై ఎల్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జూలై 4, 5న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నిరంతరం నిరుద్యోగుల కోసం ఉద్యోగ అవకాశాల కొరకు పోరాడుతున్న సంఘం ప్రగతిశీల యువజన సంఘం అని అన్నారు. అనేక దశాబ్దాలుగా యువత ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నిరంతరం పోరాడుతూ తెలంగాణ రాష్ట్ర 8వ మహాసభలు జరుపుకోబోతునమని ఈ మహాసభలకు విద్యార్థి యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని యువకులకు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో విఫలం అయ్యాయని ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదని, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా పబ్బం గడుపుతున్నారని అన్నారు. నిరుద్యోగ యువత ఏకమై తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం నాయకులు పవన్, కార్తీక్, గణేష్, నాగరాజు, రాంబాబు, పరశరాములు పాల్గొన్నారు..





## బాల ఉగ్ర నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కోదాడ - విశాలభారతి :** మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో కొలువై ఉన్న స్వయం శ్రీ బాల ఉగ్ర నరసింహస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో పాడిపంటలతో అభివృద్ధి చెందాలని కోరారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



## అభ్యాసన మెరుగుదల పరిశీలక బృందం

**చిట్యాల - విశాలభారతి :** తొలి మెట్టు, అభ్యాసన మెరుగుదల,రీడ్ కాంపైన్ లను పరిశీలించుటకు రాష్ట్ర స్థాయిలో విద్యాశాఖ నియమించిన పరిశీలకుల బృందంలో నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు టీం లీడర్ గా చిట్యాల మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండ్రాంపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ నర్సింగరావు నియమితులయ్యారు. ఈ బృందం ఈనెల 26 నుండి నల్లగొండ,సూర్యాపేట జిల్లాల్లో పర్యటించనుంది.ప్రాథమిక,ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను పరిశీలించనుంది. ఈ సందర్భంగా నర్సింగ రావు కి పలువురు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ ను ఏ శక్తి ఓడించలేదు

- ఒక గుంటకు కూడా నీడివ్వని ప్రభుత్వం
- నిజామాబాద్ రూరల్ లో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి పర్యటన.



**నిజామాబాద్ బ్యూరో విశాల భారతి :** కాంగ్రెస్ ను ఏ పార్టీ ఓడించలేదని అంత శక్తి ఏ పార్టీకి లేదని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి టిఆర్ఎస్ ప్రభుత్వం పై తీవ్రంగా విరుచు కుపడ్డారు. ఆదివారం మంత్రి సుదర్శన్ రెడ్డి రూరల్ నియోజకవర్గంలో అల్లి సాగర్, మంచిప్ప,రామడుగు, ప్రాజెక్టులను మాజీ ఎమ్మెల్సీ భూపతి రెడ్డితో కలిసి సందర్శించారు. ప్రాజెక్టులు నిర్మించి ఇన్ని రోజులైనా ఒక్క గుంట కూడా నిరందించే ప్రయత్నం టిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేదని ఏదేవా చేశారు. కాంగ్రెస్ హయాంలోనే నిర్మించిన ప్రాజెక్టులు అలానే ఉన్నాయని, ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజల ప్రజా ధనాన్ని వృధా చేసిన ఘనత టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకే చెందుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుతున్నారు అని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుంది ఆశ భావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులను చూసి టిఆర్ఎస్ పార్టీ నేతలకు రోజు రోజుకి దడ పుడుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండేదని, కమిషన్ల పేరుతో ఎమ్మెల్యేలు తీసుకుంటున్న ప్రజా ధనాన్ని అధికారంలోకి వచ్చిన తర్వాత కక్కిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కర్ణాటకలో ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ఎన్నో మార్పులు జరిగాయని గుర్తు చేశారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారని. కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొస్తే ప్రస్తుతం ఉన్న అభివృద్ధి సంక్షేమ పథకాలు రెట్టింపు రీతిలో చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ పార్టీ నేతలు కేవలం ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు చెప్పినట్టే వింటున్నారని స్వయంపాలనకు నోచుకోకపో తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరు సైనికుల పనిచేసి ఎక్కడికి అక్కడ టిఆర్ఎస్ పార్టీ చెప్తున్నా అబద్ధ ప్రచారాన్ని ఎక్కడకక్కడ ఎండగట్టాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తాహర్బిన్ అందన్, నగేష్ రెడ్డి, గడుగు గంగాధర్, అమృతపూర్ గంగాధర్, తో పాటు ఆయా మండలాలు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.



# ఆ(వే)ట మొదలయ్యింది

- బీజేపీ నేత అనుచరుడిని పార్టీలో చేర్చుకున్న జీవన్‌రెడ్డి
- రసకందాయంలో ఆర్మూర్ రాజకీయం.

**నిజామాబాద్ బ్యూరో విశాల భారతి :** ఆర్మూర్ అంటే అంతే. జీవన్‌రెడ్డి అంటే ఇంతే. ప్రత్యర్థి వర్గం ఊహించని స్టెప్పులు తీసుకుంటాడు. బలాన్ని బలహీనపరుస్తాడు. అదే తనబలంగా ప్రదర్శిస్తూ ఉంటాడు. బీజేపీ నుంచి ఆర్మూర్ బరి నుంచి అంకాపూర్ వాసి పైడి రాకేశ్‌రెడ్డి నిలిచేందుకు ఇంకా కత్తులు, బల్లాలు సిద్ధం చేసుకోకముందే ... జీవన్‌రెడ్డి రాజకీయ ఆట షురూ చేశాడు. వేట మొదలుపెట్టాడు. బీజేపీ నేత పైడి రాకేశ్‌రెడ్డి సొంత గ్రామం... అనుంగు అనుచరుడైన దేవెందర్‌రెడ్డిని బీఆరెస్ పార్టీలో చేర్చుకుని ముక్కున వేలేసుకునేలా చేశాడు. ఇంకా రాకేశ్‌రెడ్డి జాయినింగ్స్ ఆట మొదలే పెట్టలేదు. అప్పుడే జీవన్ దీన్ని మొదలుపెట్టాడు. ఎవరైతే రాకేశ్‌కు దగ్గరగా ఉన్నారో వారికి గాలమేయడం మొదలు పెట్టాడు.

కుదిరితే రిక్వెస్టు.. కుదరకపోతే వార్నింగ్.. ఇదే సూత్రం జీవన్‌రెడ్డిది. ఇందులో ఏది ప్రయోగించాడో గానీ ... ఇవాళ దేవేందర్‌రెడ్డి గులాబీ కండువా కప్పుకుంటూ విడుదలైన వీడియో జిల్లా రాజకీయాల్లో వైరల్ అయ్యింది. ఆర్మూర్ ఆట మొదలయ్యింది. జీవన్‌రెడ్డి వేట షురూ అయ్యింది. ఇక రాకేశ్‌రెడ్డి దీన్ని ఎలా తట్టుకుంటాడో... తనను నమ్ముకుని పార్టీ మారి వచ్చే వాళ్లకు ఎలాంటి ధీమా ఇస్తాడో.. భరోసా నింపుతాడో... చూడాల్సి ఉంది. ఆర్మూర్ రాజకీయం రసవత్తరంగా మారింది. అందరి దృష్టి అక్కడే ఉంది. అంతటి హైప్ పెంచుతున్నారీక్కడి నేతలు.



## జగన్నాధునికి మొవ్వా సత్య నారాయణ ప్రత్యేక పూజలు

**శేరిలింగంపల్లి-విశాలభారతి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ లో శ్రీ జగన్నాథ్ రథయాత్ర మహోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మొవ్వా సత్యనారాయణ పాల్గొని జగన్నాధునికి పూల మాల వేసి, ఆశీస్సులు తీసుకొని జగన్నాథ భారీ రథయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఆర్ కె ప్రసాద్, సత్యనారాయణ, వీరయ్య చారి, గిరి, పృధ్వి భక్తులు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన ముదిరాజ్ కులస్తులు



**ఓదెల - విశాలభారతి :** జిఎస్ఆర్ చానల్ కెమెరామెన్ బండి అజయ్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి చేసిన దాడికి . ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలో ముదిరాజ్ కులస్తులు పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ముదిరాజు సామాజిక వర్గం పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో సైతం మహిళా గవర్నరును కించపరిచి బిఆర్ఎస్ నిజరూపాన్ని చూపించిన కౌశిక్ రెడ్డి, బిసి కులమైన ముదిరాజు జాతిని అవమానించి చారిత్రక తప్పిదానికి పాల్పడ్డాడని మండిపడ్డారు. రాష్ట్రంలో 75లక్షల ముదిరాజులకు ముదిరాజ్ జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, జర్నలిస్టుపై చేసిన దాడికిగాను పాడి కౌశిక్ రెడ్డిపై కిడ్నప్, హత్యాయత్నం తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా సమాధి కడతామని ముదిరాజులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొత్కపల్లి ముదిరాజ్ సంఘం మాజీ ప్రెసిడెంట్ పిట్టల తిరుపతి, వైస్ ప్రెసిడెంట్ బండారి రాము,సమ్మయ్య, సిల్వర్ రాజేందర్, అక్కల సుధాకర్, లక్ష్మణ్, రాజ్ కుమార్, శ్రావణ్,శంకర్,ప్రశాంత్,అనిల్,శ్రీకాంత్,ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.



# బిజెపి రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ ని సన్మానించిన నాయకులు

**చిట్యాల - విశాలభారతి :** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన చిట్యాల మున్సిపాలిటీ కౌన్సిలర్ మాజీ జెడ్పిటిసి శేపూరి రవీందర్ ని మున్సిపాలిటీ కేంద్రంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లపు బుద్ధుడు మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్న శేపూరి రవీందర్ కి ప్రతి ఒక్కరం అండగా నిలుస్తామని నకిరేకల్ నియోజకవర్గం లో బిజెపి జెండా ఎగరవేసే వరకు కలిసికట్టుగా పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ ప్రాంత ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ అనునిత్యం అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న శేపూరి రవీందర్ కు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించినందుకు నకిరేకల్ బిజెపి కేడర్లో జోష్ వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, బిజెపి జిల్లా నాయకులు ముడుసు బిక్షపతి, నార్కట్ పల్లి మండల ప్రధాన కార్యదర్శి తరాల శ్రీనివాస్, మీడియా సెల్ కన్వీనర్ ఉయ్యాల లింగస్వామి గౌడ్, యువజన నాయకులు పాకల దినేష్, మర్రి హరీష్ రెడ్డి, వెంకన్న, నరసింహ, లింగయ్య, యాదయ్య, సందీప్, నవీన్, అశోక్, నాగరాజు, శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.



## వేంకటేశ్వర స్వామి ప్రత్యేక పూజలో బండి రమేష్

**శేరిలింగంపల్లి- విశాలభారతి :** చందానగర్ లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం శేరిలింగంపల్లి ఇన్ ఛార్జ్ స్వర్గీయ కొండగల్ శంకర్ గౌడ్ ఇంటికి వెళ్ళి శంకర్ గౌడ్ భార్య, ముగ్గురు కుమారులను ఆత్మీయంగా పలకరించి, వారిని శాలువాలతో సన్మానించి, ఫండ్లు, ఫలాలు అందజేసి పలకరించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి శేఖర్ గౌడ్, నర్సింగ్ రావు, సాయన్న, ఎమ్.కె. విజయలక్ష్మి, చెప్పుబాల్ రాజ్ ముధిరాజ్, శరీష్, అంజద్ అమ్ము, లక్ష్మణ్, మునాఫిఖన్ , ఎం.పి. గౌస్ పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

**నడిగూడెం - విశాలభారతి:** మిత్రుడు ఎస్సై 2014 బ్యాచ్ కు చెందిన దుండిగల్ ఎస్సై ప్రభాకర్ రెడ్డి గుండెపోటుతో ఇటీవల మరణించగా 2014 బ్యాచ్ కి చెందిన మిత్రులు మృతుడు ప్రభాకర్ రెడ్డి కుటుంబానికి 25 లక్షల రూపాయల చెక్కును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆదివారం వారి అత్తగారి నివాసమైన హయత్ నగర్ లో ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభాకర్ రెడ్డి లేని లోటును ఎంతో కొంత ఆదుకోవాలని సంకల్పంతో ముందుకు వచ్చామన్నారు.ఇట్టి 25 లక్షల రూపాయలలో 20 లక్షల రూపాయలను ప్రభాకర్ రెడ్డి కూతురు అక్షయరెడ్డి 3 సంవత్సరాలు పేరున మ్యూచువల్ ఫండ్స్ రూపంలో ఫిక్స్ డ్ డిపాజిట్ చేయగా, మిగతా 5 లక్షల రూపాయలను ప్రభాకర్ రెడ్డి తల్లిదండ్రులకు అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మృతుడి భార్య లక్ష్మి ప్రసన్న, తల్లిదండ్రులు, ప్రభాకర్ రెడ్డి అన్న దయాకర్ రెడ్డి ఎల్బీనగర్ ఎస్సై 2014 బ్యాచ్ & అప్ అధ్యక్షుడు టాటా శ్రీధర్, రామకృష్ణ, శ్రీనివాసులు, ఏడుకొండలు లతో పాటు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు..



# డాక్టర్ మోదాల మల్లేష్ కి తెలుగు వెలుగు జాతీయ విశిష్ట విద్య సేవారత్న పురస్కారం

**నకిరేకల్ - విశాలభారతి :** నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం, పాలెం గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, పోటీపరీక్షల నిపుణులు, పలు ఆంగ్ల మరియు తెలుగు దినపత్రికల కాలమిస్ట్ డాక్టర్ మోదాల మల్లేష్ కి తెలుగు వెలుగు సాహితీ వేదిక తెలుగు వెలుగు జాతీయ విశిష్ట విద్య సేవారత్న పురస్కారం తో సత్కరించింది. డాక్టర్ మల్లేష్ పోటీపరీక్షలకు సన్నదమయ్యే వారికోసం పలు ఆంగ్ల, తెలుగు దినపత్రికలలో వందలాది విద్యా సంబంధిత వ్యాసాలు వ్రాయడంతో పాటు, డిగ్రీ విద్యార్థులు, పోటీపరీక్షార్థుల కోసం పుస్తకాలు వ్రాసారు. అంతేకాకుండా ఈయన పత్తిపంటలపై కాలానుగుణంగా కనిపించే కీటకాల వైవిధ్యంపై పరిశోధన చేసాడు. ఈయన యొక్క పరిశోధన అంశాలు ప్రముఖ అంతర్జాతీయ, జాతీయ జర్నల్స్ యందు ప్రచురించబడ్డాయి. డాక్టర్ మల్లేష్ యొక్క పరిశోధనలను ఢిల్లీకి చెందిన అకినిక్స్ పబ్లికేషన్స్ యాన్ ఇంట్రడక్షన్ టు కాటన్ ఎంటమాలాజీ అనే పుస్తకరూపంలో ప్రచురించింది. విద్యారంగంలో ఈయన కృషిని గుర్తించిన తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు పట్టణంలో జరిగిన జాతీయ సంగీత సాహిత్య నృత్య సమ్మేళనం2023 ను పురస్కరించుకుని జాతీయ విశిష్ట విద్య సేవా రత్న పురస్కారంతో సత్కరించింది. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక చైర్మన్ బ్రహ్మశ్రీ పోలోజు రాజ్ కుమార్ గారు, అధ్యక్షులు బ్రహ్మశ్రీ మాచవరం గౌరీశంకరా చార్యులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నమయ్యపురంలో అలరించిన సంకీర్తనలు

**శేరిలింగంపల్లి-విశాలభారతి :** అన్నమయ్య పురంలో రాజేశ్వరీ శిష్యుల సంకీర్తనలు అలరించాయి. పద్మ శ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ శోభా రాజు సారధ్యంలో అన్నమయ్య సమేత వేంకటేశ్వర స్వామికి ప్రతి వారం నిర్వహిస్తూ వస్తున్న కార్యక్రమంలో అన్నమాచార్య భావనా వాహిని పూర్వ విద్యార్థిని శ్రీమతి కొమ్మూరి రాజేశ్వరి శిష్యులు కలిసి తొలుతగా "శ్రీ మత్ త్వదియ చరితామృత", గురు ప్రార్ధనతో ప్రారంభించి "దేవా నమోదేవా" , "కలిగెను ఇది నాకు కైవల్యము", "బ్రహ్మ మొక్కటే", "అలివేలు మంగ", "ఏమని పొగడదునే" వంటి బహుళ ప్రాచుర్యం పొందిన సంకీర్తనలను కొమ్మూరి రాజేశ్వరి, మర్రిపూడి ప్రభ, బి. విజయలక్ష్మి, పుష్పలత, ఎం హరిప్రియ, గాయత్రి అంజన, బి. విజయ్, కే జ్యస్న ఆలపించారు. వారికి తబలా పై భూమేష్, కీబోర్డ్ పై మారుతి కిరణ్ వాయిద్య సహకారం అందించారు.డాక్టర్ శోభా రాజు మాట్లాడుతూ అన్నమయ్య కీర్తనలు మంత్రాలు వాటిని నేర్చుకొని తన వంతుగా సంకీర్తనలు అందరికీ నేర్పుతోందని తన శిష్యురాలైన కొమ్మూరి రాజేశ్వరిని అభినందించారు. అనంతరం స్వరార్చన చేసిన కొమ్మూరి రాజేశ్వరి శిష్యులను డాక్టర్ శోభారాజు సాలువ, జ్ఞాపికతో సత్కరించారు. అన్నమయ్య సమేత వేంకటేశ్వర స్వామికి మంగళ హారతి, ప్రసాద వితరణతో కార్యక్రమం ముగిసింది.



## కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలి.

**పాలకుర్తి - విశాలభారతి :** తమ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ మాట్లాడిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పై చర్య తీసుకోవాలని ముదిరాజ్ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పాలకుర్తి మండలంలోని ఇరవెన్ను గ్రామంలో పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను ఊరేగింపుగా తీసుకొచ్చి గ్రామ చౌరస్తాలో దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కులాన్ని దూషిస్తూ మాట్లాడిన కౌశిక్ రెడ్డి ని ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలన్నారు. తమ కులం జోలి కొస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ముదిరాజులకు ఎమ్మెల్సీ బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యువసేన రాష్ట్ర కార్యదర్శి కొంతం మహేష్ ముదిరాజ్ ముదిరాజ్ మహాసభ పాలకుర్తి మండల కార్యదర్శి జి. ఎల్లస్వామి ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు కొంతం రాజయ్య గ్రామ కార్యదర్శులు ముదిరాజ్ కుల పెద్దలు రామచంద్రు అంజయ్య సోమయ్య సాయిలు యువకులు కొంతం రాజేష్ మహేష్ రవికృష్ణ సతీష్ అశోక్ సురేష్ పాల్గొన్నారు.

## తల్లి తండ్రులను ప్రేమగా చూసుకోవాలి

**మునగాల - విశాలభారతి :** తల్లితండ్రులను వేధించటం మానుకొని వారిని మరింత ప్రేమగా చూసుకోవాలని వయో వృద్ధుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆరె రామకృష్ణారెడ్డి అన్నారు. వయో వృద్ధుల వేదింపుల అవగాహన వారోత్సవాల సందర్భంగా ఆదివారం మునగాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబాని మార్గదర్శకులుగా వున్న పెద్దలను పిల్లలు విస్మరించకూడదని అన్నారు. తల్లి తండ్రుల పోషణ పిల్లల కనీస బాద్యతని తెలిపారు. జిల్లాలో డికేర్ సెంటర్, వృద్ధాశ్రమాన్ని ఎర్పాటు చేయకపోవటం విడ్డూరంగా వుందన్నారు. వయో వృద్ధులకు ఉచిత బస్సు, రైలు పాస్ లతో పాటు ఉచిత ఆరోగ్య భీమా ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎస్ఐ లోకేష్ కు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ రాష్ట్ర కార్యదర్శి ముస్కుల గోవిందరెడ్డి, జిల్లా అద్యక్షులు రామచంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు నాగిరెడ్డి విజయమ్మ, వుప్పుల పిచ్చమ్మ, లింగా రెడ్డి, ఆరె వెంకటరెడ్డి, ఎలకా జానిరెడ్డి, బిక్షారెడ్డి పాల్గొన్నారు.

# గోపంపల్లి తండా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

**శేరిలింగంపల్లి-విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండాలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అధికారులకు తెలిపారు. గోపనపల్లి తండాలో కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు తమ కాలనీలో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు, మంచి నీళ్లు, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరగా.. వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. గోపనపల్లి తండా వాసులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్, సీసీ రోడ్డు, మంచి నీళ్లు, అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు వేగంగా చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జీహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి కావాల్సిన తగు చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని ప్రజలకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు శేఖర్, ప్రకాష్, వేణు, రంగస్వామి, వర్క్ ఇన్ స్పెక్టర్ విశ్వనాథ, గోపనపల్లి తండా కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా జగన్నాథ స్వామి రథయాత్ర



**శేరిలింగంపల్లి-విశాలభారతి :** మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ ఎక్స్ రోడ్డు ప్రధాన రహదారి పై ఇస్కాన్ హరే రామ హరే కృష్ణ ఆధ్వర్యంలో జగన్నాథ స్వామి రథ యాత్ర వేడుకగా జరిగింది. ఇస్కాన్ ప్రతినిధులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, హాఫీజ్ పేట్ డివిజన్ బాలింగ్ గౌతమ్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్రపు గంగాధర్ రావు, మోహన్ ముదిరాజ్, గోపరాజు శ్రీనివాస్ రావు, బాబ్జీ, ఖాలి దిండి రోజా, సుప్రజ, స్వామి నాయక్ పాల్గొన్నారు.




## జోరుగా సాగుతున్న ఇసుక మాఫియా

**మోతె - విశాలభారతి :** మోతె మండల పరిధిలోని పాలేరు వాగులో జోరుగా సాగుతున్న ఇసుక మాఫియా. ఉర్లుగొండ, నర్సింహాపురం, తుమ్మ గూడెం, నేరేడవాయి, రాయికుంట తండా ఆ గ్రామాలకు చెందిన కొంతమంది అక్రమంగా ఇసుక తోడి పట్టణాలకు తరలిస్తున్నారు. ఒక్కొక్క ట్రాక్టర్ ఇసుక బండి 6 నుంచి 9000 వేలు దాకా అమ్ముకుంటున్నారు. లక్షలు విలువ చేసే ఇసుక తరలిపోతుంది. అట్టి సంబంధిత అధికారులు నిమ్మకు నీరెక్కినట్టు వ్యవహరిస్తున్నారు. పలు గ్రామాల ప్రజలు ఇసుక రవాణా చేసే వారిని కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# బస్సు యాత్ర ద్వారా టీడీపీ ఎన్నికల ప్రచారం..

- ఎక్కువ అసెంబ్లీ నియోజకవర్గాలు కవర్ అయ్యేలా రూట్ మ్యాప్.
- బస్సు యాత్ర లోపే గ్రామస్థాయి వరకు పార్టీ కమిటీల నియామకం పూర్తి...
- తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ వెల్లడి..



**హైదరాబాద్,విశాల భారతి:** బస్సు యాత్ర ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులను ఎన్నికలకు సమాయాత్తపర్చడమే ఈ బస్సు యాత్ర ప్రధాన లక్ష్యమన్నారు. ఆదివారం టీడీపీ రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో భువనగిరి, మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గ ముఖ్య నాయకులతో జ్ఞానేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం లోని అసెంబ్లీ నియోజకవర్గాలన్నీ కలుపుతూ బస్సు యాత్రకు రూట్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. తుది కసరత్తు పూర్తయ్యాక రూట్ మ్యాప్‌తో కూడిన బస్సు యాత్ర షెడ్యూల్‌ను ప్రకటిస్తామన్నారు. సాధారణ ఎన్నికలు డిసెంబర్‌లో నిర్వహించే అవకాశం ఉన్నందున ఈ బస్సు యాత్ర నుంచే టీడీపీ పార్టీ కేడర్ ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. ఆ దిశలోనే బస్సు యాత్రను ప్లాన్ చేస్తున్నామని, వీలైనన్ని ఎక్కువ అసెంబ్లీ నియోజకవర్గాలు కవర్ అయ్యేలా రూట్ మ్యాప్‌ను రూపొందిస్తున్నామని చెప్పారు. బస్సు యాత్రలో రాష్ట్ర ముఖ్య నేతలతో పాటు ఆయా జిల్లాల, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. బస్సు యాత్రలోనే పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీలో ఉండే అభ్యర్థులను కూడా ప్రకటిస్తామని స్పష్టం చేశారు. బస్సు యాత్ర విజయవంతమయ్యేలా పార్టీలోని అన్నిస్థాయిల కమిటీలను నియామకం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ తుది దశకు చేరుకుందని, పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్లను ఇన్‌చార్జిలుగా నియమిస్తున్నామని చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా మండలాలు, డివిజన్, గ్రామ కమిటీలను వెంటనే నియామకం చేసే సంస్థాగత నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందని తెలిపారు. క్షేత్ర స్థాయి వరకు పార్టీ కమిటీల నియామకం పూర్తిచేసుకున్నట్టయితే ఆయా కమిటీల బాధ్యులు బస్సు యాత్రకు పార్టీ శ్రేణులను పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉంచడానికి వీలుంటుందన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలలో పార్టీ ముఖ్య నాయకులు సమావేశమై బస్సు యాత్ర విజయవంతానికి అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసుకోవాలని సూచించారు. స్థానికంగా ఉంటూ పనిచేసే వారికే పార్టీ పదవులు...స్థానికంగా ఉంటూ పార్టీ కోసం కష్టపడి చేసే నాయకులనే పదవులలో నియమించాలని పార్లమెంటు అధ్యక్షులను, అసెంబ్లీ ఇన్‌చార్జిలను కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశించారు. పాత, కొత్త తేడా లేకుండా అందరికీ సముచిత స్థానం కల్పించాలని సూచించారు. సాధారణ ఎన్నికల షెడ్యూల్ వచ్చే వరకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో పూర్తిచేసి పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతం చేయడంలో నిర్లక్ష్యం వహించే వారిని ఎవరినీ ఉపేక్షించబోమని, ఏ సమయంలోనైనా వారిని పార్టీ పదవుల నుంచి తొలగిస్తామన్నారు. వార్డు స్థాయి నుంచి కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేయడం ద్వారా వచ్చే సాధారణ ఎన్నికలకే కాకుండా ఆ తర్వాత వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే నాయకులకు ప్రయోజనం కలుగుతుందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలను ఆదేశించారు. ఈ సమావేశంలో జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర కార్యదర్శి రాపోలు నర్సింహా, జిలమోని రవీందర్, భువనగిరి పార్లమెంటు అధ్యక్షుడు ఎన్.కృష్ణమాచారి, మహబూబ్‌నగర్ పార్లమెంటు అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర సంపదను దోచుకుంటున్న కేసీఆర్..

**హైదరాబాద్,విశాల భారతి:** సీఎం కేసీఆర్‌కు అధికారం ఇస్తే రాష్ట్ర సంపదను దోచుకొని,ప్రత్యేక విమానాలు కొనుగోలు చేసి దోపిడీ చేస్తున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. అంబర్ పేట పోచమ్మ బస్తీలో ఆదివారం బీఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కాంట్రాక్టర్లు ఇచ్చే కమిషన్లకు కక్కుర్తిపడి మెగా లాంటి బడా కంపెనీలకు వేల కోట్లు దోచిపెడుతున్నాడని విమర్శించారు.

మద్యం కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసీఆర్ కూతురు కవిత ప్రత్యేక విమానంలో రూ.100 కోట్లు ఢిల్లీకి తరలించినట్లు ఈడీ కేసు నమోదు చేసినా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశించారు.పోటీ పరీక్షల కోసం లక్షలాదిమంది నిరుద్యోగులు కష్టపడి చదువుతుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం కోట్ల రూపాయలకు గ్రూప్1 ప్రశ్నా పత్రాలను అమ్ముకున్నారని ఆరోపించారు. గ్రూప్1 పరీక్షలను రద్దు చేయాలని బీఎస్పీ ఆధ్వర్యంలో టీఎస్పీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడిస్తే, పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టారన్నారు. ఇన్నాళ్లు రాజకీయాలు అగ్రకులాలకు చెందిన వారే చేశారన్న ఆయన వాళ్ళ కుట్రలకు బలయ్యింది మాత్రం బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ వర్గాలేనన్నారు.డా.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యంగం రాసినందువాళ్లే బహుజన వర్గాలకు ఆత్మగౌరవం, రాజకీయ ప్రాతినిధ్యం దక్కిందన్నారు. ఉత్తర ప్రదేశ్ లో మాయావతి నేతృత్వంలో బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు లక్షలాది ఎకరాల భూములు పంచిన పార్టీ బీఎస్పీనేనని అన్నారు.వందలాది మంది విద్యార్థుల ఆత్మ బలిదానాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణలో అమరుల ఆశయాలు నెరవేర్చడంలో కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారన్నారు.త్యాగాలు ఒకరివైతే భోగాలు మాత్రం కల్వకుంట్ల కుటుంబానికి అని విమర్శించారు.కేవలం ఎన్నికల్లో ఓట్ల కోసమే అధికార పార్టీ నాయకులు పేదల వద్దకు వస్తారన్న ఆయన పేదల సమస్యలను పట్టించుకోరని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో అధికార బిఆర్ఎస్ ను ఓడించి,బీఎస్పీని గెలిపించాలని కోరారు.

# చర్ల మండలంలో గడపగడపకు బిజెపి



**చర్ల - విశాలభారతి :** భారతీయ జనతా పార్టీ చర్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం చర్ల మండలంలో గడపగడపకు బిజెపి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ,రాష్ట్ర కార్యదర్శి కుంజ సత్యవతి హాజరయ్యారు.. ప్రధానమంత్రి మోదీ 9 సంవత్సరాల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మోడీ గారు దేశంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి లక్ష్మీ కాలనీ,విజయ కాలనీ బూతు నందు ప్రజలకు వివరించడం జరిగింది.. కరోనా కష్టకాలం నుండి పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా దేశంలోని 80కోట్ల మందికి ఉచితరేషన్ అందిస్తున్నది నరేంద్ర మోడీ అని, కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 11 కోట్ల రైతుల ఖాతాలకు ఏడాదికి 6000 రూపాయలు బదిలీ చేస్తున్న ఘనత నరేంద్ర మోడీ గారిదే నని, ఉజ్వల యోజనతో 9.6కోట్ల మహిళలకు పొగ చూరిన కట్టెల నుంచి విముక్తి కల్పించిన ఘనత బిజెపి ప్రభుత్వానిదని, ఆయుష్మాన్ భారత్ ద్వారా 23. 34కోట్లకు పైగా వైద్య బీమా కార్డులు జారీ చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కుతుందని, దేశ వ్యాప్తంగా 220 కోట్లకు పైగా కోవిడ్ వ్యాక్సిన్ దోసులు ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని ప్రజలకు వివరించడం జరిగింది. రాబోవు కాలంలో మరొకసారి బిజెపి ప్రభుత్వాన్ని బలపరచాలని కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు సంతపురి సురేశ్,ప్రదాన కార్యదర్శి పుగాకు పూర్ణ చందు, ఎడవల్లి శేషగిరిరావు ,ఉపాధ్యక్షులు

ముత్తారం రత్తయ్య,కార్యదర్శి కొండేటి చంద్ర శేఖర్, రాచకొండ అనిల్,మచ్చ కుమార్,కేత సంతోష్, శరత్, సాయిరాం,వరద రాజు తదితరులు పాల్గొన్నారు ,

# డబ్బు ఇచ్చిన.. ప్లాట్ రాలే.

- సాహితీ శర్వాణి ఎలైట్
- ఇన్ఫ్రాస్ట్రక్చర్ వెంచర్ బాధితుల ఆవేదన.
- ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో ఆవేదన ధర్నా.




**హైదరాబాద్ - విశాలభారతి :** టవర్స్ నిర్మించి ప్లాట్లు ఇస్తామని చెప్పి కోట్ల రూపాయల డబ్బులు దండుకొని ప్లాటు కట్టియకుండా మోసం చేశారని సాహితీ శర్వాణి ఎలైట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వెంచర్ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ నిద్ర పోతుందా.. అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రెగ్యులేటరీ అథారిటీ స్పందించి చర్యలు చేపట్టాలని కోరింది. ఈ మేరకు ఆదివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో సాహితీ శర్వాణి ఎలైట్ అమీన్పూర్ ప్రాజెక్టు బాధితుల సంఘం అధ్వర్యంలో ఆవేదన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులు హనుమంతరావు, బివి రమణ, వంశీ మధుకర్, కిషన్ రెడ్డి, భీమేష్,గణేష్, మురళీకృష్ణ,శివాజీ,కిరణ్,శివ తదితరులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సత్యం స్కాం, అగ్రిగోల్డ్ స్కాం విషయంలో అప్పటి ప్రభుత్వం బాధ్యతగా తీసుకొని పరిష్కరించినట్టుగానే సాహితీ శర్వాణి ఎలైట్ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించి సాహితీ శర్వాణి ప్రాజెక్టులో ప్లాట్ కోసం డబ్బు చెల్లించిన కొనుగోలు దారుల వివరాలను సేకరించి ప్లాట్ లేదా వారికి తిరిగి డబ్బును వెనక్కి చెల్లించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా వాస్తవ వివరాలతో ఓ కమిటీని నియమించి వివరాలు సేకరించిన తర్వాత ఈ ప్రాజెక్టుని తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ ద్వారా థర్డ్ పార్టీ బిల్డర్ కి అప్పగించి నిర్మించి ప్లాట్లు అప్ప చెప్పాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టి బాధితులు అందరికీ సరైన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు రాఘవేందర్, ప్రవీణ్, సుమన్, వాసుదేవ్, సురేష్, నవీన్, ప్రలాద్, శోభన, కవిత, ఛాయాదేవి, మధు వాణి తదితరులు పాల్గొన్నారు.





# ట్యాంక్ బండ్ పైన భారీగా బోనాల ఊరేగింపు..

- హాజరై ప్రారంభించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్.

**హైదరాబాద్ - విశాలభారతి:** ఆషాడ మాసంలో జరిగే బోనాల పండుగ మొదలైంది. దీనిలో భాగంగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్ బండ్ లోని జగదీష్ దేవాలయం నుండి మొదలై ట్యాంక్ బండ్ మీదుగా కనకాల కట్ట మైసమ్మ దేవాలయం వరకు పెద్ద ఎత్తున మహిళలతో బోనాల ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎం ఎం శ్రీనివాస్ తో కలిసి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై పూజలు నిర్వహించి బోనాల ఊరేగింపును ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## సోషల్ మీడియా వేదికగా అభివృద్ధిపై ప్రచారం చేయాలి

- పాలకుర్తి నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి

**పాలకుర్తి - విశాలభారతి :** పాలకుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ తో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తిలో ఆదివారం క్యాంప్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో చేయాల్సిన ప్రచారంపై వారికి దిశానిర్దేశం చేశారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ"సీఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధిని సోషల్ మీడియా వేదిక ద్వారా విస్తృతంగా ప్రజలకు వివరించాలి.

ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై వెంటనే ఘాటుగా స్పందించాలని అన్నారు. ప్రజలకు సీఎం కెసిఆర్ చేస్తున్నంతగా మరెవ్వరూ చేయలేదని తెలంగాణ తరహా అభివృద్ధి దేశంలో ఇతర రాష్ట్రాల్లో జరగలేదుకేవలం సీఎం తెలంగాణ ప్రభుత్వాన్ని బాదనాం చేయడానికి మాత్రమే విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చూస్తున్నారు. మన అభివృద్ధి సంక్షేమ పథకాలే మనకు శ్రీరామరక్ష సీఎం కెసిఆర్ మరోసారి గెలిపించడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారు. మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాను. మీకు ఏ కష్టం వచ్చిబా అదుకునే బాధ్యత నాదే మనమంతా కష్టపడి పనిచేద్దాం బీఆర్ఎస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకోద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్, యూత్ నాయకులు పాల్గొన్నారు.



## ఆర్ఎస్ టెన్నిస్ విజేతలుగా అనీల్ రెడ్డి,వెంకన్న.

**మేడిపల్లి - విశాలభారతి :** బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన ఆర్ఎస్ ఓపెన్ టెన్నిస్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం హోరాహోరీగా జరిగింది.ఈ ఫైనల్ మ్యాచ్ లో ఆల్ స్టార్ టెన్నిస్ అకాడమీ ఆటగాళ్లు అనిల్ రెడ్డి దూపటి వెంకన్న ఘన విజయం సాధించారు.

# బీసీ ఏ లోకి ముదిరాజులను చేర్చాలి.




**ముషీరాబాద్ - విశాలభారతి:** ముదిరాజులను బిసిడి నుండి బీసీ ఏ లోకి చేర్చాలని తెలంగాణ రాష్ట్ర మత్స్యకారుల సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో ముదిరాజుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమితి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సమితి మహిళా అధ్యక్షురాలు కోట్ల పుష్పలత మాట్లాడుతూ 75 సంవత్సరాలు పూర్తయిన నేటికి కూడా ముదిరాజులు బ్రతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదని సమాజంలో అత్యంత పేదరికంలో నెట్టివేయబడ్డారని అన్నారు. విద్యా ఉద్యోగ రాజకీయాల్లో రిజర్వేషన్లు ఫలాలు పొందలేదన్నారు. ముదిరాజుల బీసీ డీలో ఉండడమే వెనుకబడడానికి కారణమని, సుప్రీంకోర్టు నుండి బీసీ ఏ కి సంబంధించిన నోటిఫికేషన్ తెలంగాణ బీసీ కమిషన్ వెంటనే చేపట్టాలని కోరారు. తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులను అన్ని రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయని మండిపడ్డారు. ముదిరాజుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికల తో పాటు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో లోకబోయిన రమణ, పొట్లకాయల వెంకటేశ్వర్లు, నీలకంఠం, శివ, వినోద్ కుమార్, రమేష్, గురుమూర్తి, సురేష్, నర్సింలు తోపాటు భారీగా ముదిరాజులు పాల్గొన్నారు.

**మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.**

**హైదరాబాద్ - విశాలభారతి :** మున్నూరు కాపులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘ ఆధ్వర్యంలో మున్నూరు కాపు ఆత్మగౌరవ మహాధర్నా చేపట్టింది. ఈ ధర్నాకు సంఘం ప్రతినిధులు ఉగ్గే శ్రీనివాస్ పటేల్, రాజ్యలక్ష్మి, కొంతం దీపిక, సందీప్, మామిళ్ళ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో దగా పడ్డది మున్నూరు కాపులేనని 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యేలు మంత్రులు ఉన్నా మున్నూరు కాపులకు సంక్షేమ ఫలాలు అందడం లేదన్నారు. ఇతర కులాలకు వారి వారి వృత్తిపరంగా ఫలాలు అందుతున్నప్పుడు మున్నూరు కాపులకు ఎందుకు రావడంలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో 23 శాతం ఉన్న మున్నూరు కాపులకు 10 శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని, మున్నూరు కాపు బంధు పథకం తో పాటు కులవృత్తులకు 5 లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు. మున్నూరు కాపులు అభివృద్ధి చెందడానికి శాసనసభలో నామినేటెడ్ పదవుల్లో 30% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ మాహా ధర్నాలో వేల్పురి శ్రీనివాస్, గంగాధర్ తో పాటు వివిధ జిల్లాలకు చెందిన మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్

**పాలకుర్తి - విశాలభారతి :** జనగామ జిల్లా కేంద్రంలో గాయత్రి గార్డెన్స్ లో జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్ అధ్యక్షతన రివ్యూ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జనగామ జిల్లా ఇంచార్జి తోట రాకేశ్ యాదవ్ మాట్లాడుతూ" హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ లో భాగంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ లో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు, జిల్లా అసెంబ్లీ కమిటీ మండలాల అధ్యక్షులు, కమిటీలు జాబితా సిద్ధం చేసి పంపడం జరిగింది. అదేవిధంగా బెహెటెర్ భరత్ భునియద్ ఛాలెంజ్ ఫండ్ రైజ్ కుడా చెయాలని యువతకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు దాసరి క్రాంతి కొరుకుప్పుల మధు, సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్ యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.



**కట్టంగూర్ - విశాలభారతి :** కట్టంగూర్ మండలం ఈదులూరు గ్రామ పంచాయతీలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి పేద ప్రజలకు ఉచిత అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి లక్ష రూపాయల విలువగల మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రాపోలు రఘునందన్ మరియు సెక్రటరీ డాక్టర్ గౌతమ్ రెడ్డి ట్రెజరర్ డాక్టర్ పూర్ణచందర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనాథ్ నాయుడు జాయింట్ సెక్రెటరీ డాక్టర్ సోమ సంతోష్ డాక్టర్ రవి కిరణ్ డాక్టర్ రాకేష్ డాక్టర్ రమేష్ కుమార్ మరియు డాక్టర్ రాపోలు మంజుల డాక్టర్ కే సుష్మ డాక్టర్ జి వెంకట రమణ డాక్టర్ సోమ సుశ్రుత డాక్టర్ శ్రీ భవ్య డాక్టర్ దైద సుష్మ మరియు హాస్పటల్ స్టాఫ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఈదులూరు గ్రామ సర్పంచ్ నారాయణ, ఎంపిటిసి గీతలకు ఈదులూరు గ్రామ ప్రజలు ఈ వైద్య శిబిరానికి హాజరైయ్యారు.



## మడకం ప్రసాద్ దొర పై బిఆర్ఎస్ నేతలు దాడినీ ఖండిస్తున్నాం.

**భద్రాచలం - విశాలభారతి :** మడకం ప్రసాద్ దొర పై బిఆర్ఎస్ నేతలు దాడినీ ఖండిస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బహుజన సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్ రావు అన్నారు. అశ్వరావుపేట మండలంలోని మల్లాయిగూడెం గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మడకం ప్రసాద్ దొర ప్రచారం నిర్వహిస్తుండగా బహుజన్ సమాజ్ పార్టీ అశ్వరావుపేట నియోజకవర్గం అధ్యక్షులు సంఘం దుర్గారావు భూ వివాదాన్ని మడకం ప్రసాద్ దొరకి వివరిస్తుండగా బిఆర్ఎస్ సర్పంచ్ మరియు అనుచరులు ముకుమ్మడిగా దాడి చేశారని మడకం ప్రసాద్ దొర కారు అద్దాలు పగలగొట్టి అకారణంగా దౌర్జన్యానికి పాల్పడ్డారని అన్నారు. బిఆర్ఎస్ గుండాల దాడిని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోతామని భయంతో బిఆర్ఎస్ గుండాలు ప్రత్యక్ష పరోక్ష దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన చెందారు.మీ అరాచకాలకు అడ్డుకట్ట వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఇల్లందుల శేష అవతారం భద్రాచలం మండల ప్రధాన కార్యదర్శి మార్కాపురం సీతారాములు ఉపాధ్యక్షులు కొవ్వాల రవి, జి మధు ఈశ్వర్ ఆదివాసి నాయకురాలు కంగాల రమణకుమారి పాల్గొన్నారు.

# మా పల్లెటూరు



పసిడి పంటల పల్లె తల్లి మనసు పులకరించేమమ తల మాగాని తను అంతా రాసినతరగతి కవిత గిరినా పల్లెటూరు తల్లి పల్లెకు వందనం అభివందనంమా ఊరు పల్లెటూరు పచ్చటి ప్రకృతితో అందమైన పొలాలుతో చెరువుగట్టులు పొలంగట్లు ఏటి మీద పైరగాలి ఆ గాలికి దరిని తాకే అలల సవ్వడి, కొండలు ,గుట్టలు, పచ్చటి మైదానాలు ,కోడి కూతల చప్పుళ్ళు, కొంగ భావాల ప్రయాణాలు ,చెట్టు చెట్టు తిరిగే కాకుల విహారము, తుమ్మెద సప్పోళ్ళు, రామచిలక పలుకులు, చాకిరేవు దెబ్బల మోతలు ,కోకిల గానాలు, బాయికాడ ఈత చెట్టుకి గిజిగాడి గూళ్ళు ,చెరువులో నల్లరాతి గుట్టల వలె గేదెల గుంపులు, గోవులు మేకలు ఇలా సకల జీవరాసులతో సబ్బండ వర్గాల ప్రజలతో నా పల్లె కళకళలాడుతూ కాలాన్ని మరిపించే విధముగా పల్లె జీవన విధానము ఉంటుంది ప్రకృతి అందాలతో స్వచ్ఛమైన ప్రేమ మమతాను రాగాలు కలిగిన పల్లె ప్రజలతో నా పల్లెటూరు పండు వెన్నెల పూతోట. కలలకు పుట్టినిల్లు నా పల్లెటూరుకవితకు పుట్టినిల్లు నా పల్లెటూరుకలం రాసే సిరాకు పుట్టినిల్లు నా పల్లె టూరుజనుల నోట ఉండే జానపదులకు పుట్టినిల్లు నా పల్లెటూరుప్రధానంగా పల్లెటూరు అంతా ఎక్కువగా చెట్లతో, మొక్కలతో నిండి ఉంటుంది. ఇంకా పల్లెటూళ్ళల్లో ఉండే ఇళ్ళు కూడా పూల మొక్కలతో, కాయగూరల పాదులతో చక్కగా ఉంటుంది. పల్లె టూరులో జరిగే పెండ్లిలు ఎంతో కన్నుల పండుగగా జరుగుతాయి పెండ్లి కుమారుడైన పెండ్లి కుమార్తెకైనా నలుగువేసే సందర్భంలో మూడు లేదా ఐదు ఇండ్లలో నలుగు వేస్తారు. ఆ నలుగు కార్యక్రమానికి చిన్నలు పెద్దలు బావలు మరదలు ఇలా పల్లెనిండా అల్లుకొని ఉన్న వరుసైన వారు వస్తారు. ఆటపాటలతో నలుగు వేస్తారు పల్లెటూర్లో జరిగే పెళ్లి వేడుకలు ఇదో గొప్ప అరుదైన ఘట్టం ఇలా చెప్పుకుంటూ పోతే నా పల్లె టూరు ఎన్నో మమత అనురాగాలకు మానవత్వానికి మంచితనానికి స్వచ్ఛతకు ప్రేమానురాగాలకు నిలయమైంది నా పల్లెటూరు. నా పల్లె అందము అడుగు అడుగున ఉత్సాహాన్ని ఆహ్లాదకరమైన ఆనందాన్ని ఇస్తుంది. నిండు పున్నమి వెన్నెల్లో ఉంటుంది నా పల్లె ఎంతో అందంగాపల్లె పిల్లల ఆటపాట ల తో పల్లె ఉంటుంది సందడిగాపచ్చటి పసిడి పంటలు గలనా పల్లె తల్లీ పల్లెవాసుల ఇళ్ళ నిర్మాణం, కట్టాల నిర్మాణం ఎంత ఉన్నత స్థాయిలో ఉండేవో రెండు దశాబ్దాలకు పూర్వం కట్టిన గృహాల్లోని కళాకౌశలమే నిదర్శనం. గృహనిర్మాణంలో నాటి గ్రామస్తులు ముఖద్వారం శాస్త్రీయ శిల్పాలు, నగిషీలు, గిలకలు, లతలు, పూలు మొదలైన వాటిని చెక్కి అలంకరించే వారు. గృహంలో మొగరాలను, దూలాలను పైకెత్తి అమర్చిన నైపుణ్యం ఈనాటి ఇంజనీర్ల ప్లానుకు ఏ మాత్రం తీసిపోదు. ఆ విధంగా నాటి గ్రామాలు కళావిలాసాలతో విలసిల్లాయి.దేశ సమైక్యతను చాటే విధంగా నాడు అన్ని వృత్తుల వారు, కులాల వారు, తెగల వారు, మతాల వారు కలిసిపోయి సాంఘిక జీవనం గడిపే వారు. గ్రామాల్లో ముఖ్యవృత్తి వ్యవసాయం. మిగతా ఉపవృత్తుల వారు వ్యవసాయంలో మమేకమై జనజీవన ఆర్థిక ప్రగతికి తోడ్పడే వారు. గ్రామం కేంద్రంగా అందరూ కలిసి సమభావం, సహజీవనం సాగిస్తూ మన సంస్కృతిని, సంప్రదాయాలను గౌరవిస్తూ సమతా విలువలతో, జీవించే వారు.గ్రామ కట్టుబాట్లకు లోనై ప్రజలు నాడు సంప్రదాయ బద్ధంగా, ఐక్యభావనలతో గ్రామ పురోభివృద్ధే ధ్యేయంగా సహాయ సహకారాలందించుకొనే వారు. ప్రజలు అందరు గ్రామ ఔన్నత్యాన్ని చాటే దానికి పాటు పడేవారు. ఇది మా పల్లెటూరి జీవన రేఖ పల్లె తల్లికి వందనం పల్లె తల్లులకు పాదాభివందనం



గట్టిగుండ్ల రాము , జర్నలిస్ట్

# నేరగాళ్లు రాజ్యమేలుతున్నరు.

- ఈ రాష్ట్రం ఇక నాశనమే..
- నేను కులరాజకీయాలు చేయలేను
- జనసేనకు రాజోలు ఊపిరిపోసింది
- జనసేనాని పవన్ కల్యాణ్



**ఆంధ్రప్రదేశ్ - విశాలభారతి :** నేరగాళ్లు రాజకీయాలు చేస్తే రాష్ట్రం నాశనమవుతుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలులో జనసేన నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడారు. వైసీపీ నేతలు పులివెందుల సంస్కృతిని అన్ని చోట్లకు తెచ్చారని పవన్ అన్నారు. నేరగాళ్ల బెదిరింపులకు మంచివాళ్లు కూడా లొంగిపోతారని వ్యాఖ్యానించారు. వైసీపీ చేసినట్లు తాను కుల రాజకీయాలు చేయలేనని చెప్పారు. విభిన్న కులాలు, మతాల నుంచి జనసేన సభ్యులను తీసుకున్నట్లు వివరించారు. తమ పార్టీ ఓడిన తర్వాత కూడా నిలదొక్కుకోవడమే గొప్ప విషయమన్నారు. ప్రజలకు జనసేన భావజాలం అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. "కుల, మత ప్రస్తావన రెచ్చగొట్టేందుకు కాదు. కుల సర్దుబాటు కోసమే కులప్రస్తావన తీసుకొచ్చాను. రాజోలు విజయం జనసేనకు ఊపిరి పోసింది. రాజకీయ పదవుల్లో మూడోవంతు మహిళలు ఉండాలి. ప్రజల హక్కులకు భంగం కలిగితే పోరాడతా. ఎదురుతిరుగుతా. రూ. 200 లంచం తీసుకున్న ఉద్యోగికి శిక్ష పడుతుంది. రూ. వేల కోట్లు దోపిడీ చేసే నేతలు పరిపాలన చేస్తున్నారు. మన ఓట్లు తీసేస్తారు.. దొంగ ఓట్లు వేస్తారు.. జాగ్రత్త. మన ఓటుతో గెలిచి జవాబుదారీతనం లేకపోతే కుదరదు. పార్టీ నుంచి వెళ్లిపోయిన వారిని ప్రజలు రీకాల్ చేయాలి. రెఫరెండం పెట్టి అనర్హత వేటు వేసేలా చట్టాలు తీసుకురావాలి. గోదావరి జిల్లాల నుంచే మార్పు మొదలు కావాలి. వచ్చే ఎన్నికలు మార్పునకు సంకేతం. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

**విప్లవపంథాతో ఉన్న రాజకీయ నాయకుడిని జగన్ చూడలేదు**

జగన్ బాగా పరిపాలించి ఇంకోసారి గెలిచినా మాకు అభ్యంతరం లేదు. కానీ ఎవ్వరూ పోటీ చేయకూడదని బెదిరిస్తే ఇప్పటిదాకా రాజకీయ నాయకుడిని మాత్రమే చూశారు. కానీ విప్లవపంథాతో ఉన్న రాజకీయ నాయకుడిని జగన్ చూడలేదని సీఎం జగన్‌ను జనసేనాని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డిపై తనకు వ్యక్తిగతంగా ద్వేషంలేదని పవన్ అన్నారు. కానీ సీఎం అయ్యాక తాను సర్వాధికారిని. అందరూ తన బానిసలంటే.. నీ బాంచన్ దొర అంటూ నీ కాళ్లుమొక్కే వ్యక్తులంకాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారాహి యాత్రలో భాగంగా మలికిపురం బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ఈ మేరకు మాట్లాడారు. వైసీపీ అవినీతి చదివేకొద్దీ తన కళ్ల సైట్ పెరిగిపోతుందని పవన్ అన్నారు. గోదావరి జిల్లాల్లో క్రిమినాలిటీని, చైన్ గ్యాంగ్స్, రౌడీ గ్యాంగ్‌స్‌ను తీసుకురావద్దని వైసీపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చైన్ గ్యాంగ్స్, రౌడీ గ్యాంగ్‌స్‌ను పులివెందుల, ఇడుపులపాయలో పెట్టుకోవాలంటూ సీఎం జగన్‌పై పవన్ మండిపడ్డారు. వైసీపీ ప్రోత్సాహంతో క్రిమినల్స్ దాడి చేద్దామని చూస్తే తాను విప్లవకారుడినని, రౌడీలు, క్రిమినల్స్, ఫ్యాక్షనిస్టులకు భయపడే వ్యక్తిని కాదని హెచ్చరించారు. అభివృద్ధిపై ఏం మాట్లాడినా కేసులు పెడతామని బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజోలు విజయం గాయపడ్డ గుండెకు సేదతీరినట్లయిందని, రాజోలులో వెలిగించిన చిరుదీపం.. రౌడీలు, దౌర్జన్యాల పాలిట అఖండజ్యోతి అవుతుందని పవన్ స్పష్టం చేశారు. కులాల మధ్య చిచ్చుపెట్టడానికి తాను రాలేదని, కులాలను కలపడానికి రాజకీయాల్లోకి వచ్చానని పవన్ అన్నారు.

## హన్మకొండలో ఘోర రోడ్డు ప్రమాదం

**హైదరాబాద్ - విశాలభారతి :** హన్మకొండ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. టిప్పర్, కారు ఢీకొన్న ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఆత్మకూరు కటాక్షపూర్ ప్రధాన రహదారిపై ఆదివారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. దైవ దర్శనానికి వెళ్లి వస్తుంటే జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందడం స్థానికంగా కలచివేస్తోంది. ఓ కుటుంబానికి చెందిన వారు ఆదివారం ఉదయం మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనానికి కారులో వెళ్లారు. దర్శనం అనంతరం సాయంత్రం తిరిగి వస్తుండగా వీరు ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురైంది. టిప్పర్ వాహనం వీరు ప్రయాణిస్తున్న కారును ఢీకొట్టడంతో విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే చనిపోగా, మరో ఇద్దరికి తీవ్రగాయాలైనట్లు తెలుస్తోంది. టిప్పర్ వేగంగా వచ్చి ఢీకొట్టడంతో కారు నుజ్జునుజ్జు అయింది. చనిపోయిన వారిలో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలిస్తున్నారు. గాయపడిన వారికి చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. వీరు గ్రేటర్ వరంగల్ పరిధిలోని కాశీబుగ్గకు చెందినవారని పోలీసులు భావిస్తున్నారు.

# బీసీలంటే చిన్నచూపు ఎందుకు?

- జగన్ కార్యక్రమాలకు జనం వస్తలేరు
- యువగళం దెబ్బకు ముఖ్యమంత్రి షేక్



**ఆంధ్రప్రదేశ్ - విశాలభారతి :** ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై టీడీపీ యువ నేత నారా లోకేష్ విమర్శలు గుప్పించారు. జగన్ సర్కార్ సాగునీటి ప్రాజెక్ట్‌లను గాలికొదిలేసిందని, టీడీపీ హయాంలో రూ.18,265 కోట్లతో చెరువులు అభివృద్ధి చేశామన్నారు. తిమ్మాజీకండ్రిగ దగ్గర చెక్‌డ్యామ్ నిర్మిస్తామని, ప్రజల సాగు, తాగు నీటి కష్టాలు తీరుస్తామని తిమ్మాజీకండ్రిగ గ్రామస్తులకు లోకేష్ హామీ ఇచ్చారు. జగన్ ప్రభుత్వానికి దోపిడీపై ఉన్న శ్రద్ధ పేదల ఇళ్లపై లేదని, సెంటు పట్టా పేరుతో నివాస యోగ్యంకాని స్థలాలను అంటగట్టి రూ.7 వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. అధికారంలోకి రాగానే ఇళ్లులేని పేదలకు ఇళ్లు ఇస్తామన్నారు. తిమ్మాజీ కండ్రిగ గ్రామస్తులు లోకేష్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. యువగళం దెబ్బకు సైకో సీఎం షేక్ అయ్యాడని, సైకో పోవాలి, సైకిల్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. జగన్ కార్యక్రమాలకు జనం రాక ఫెయిల్ అవుతున్నాయని, అందుకే జగన్ వారానికో కొత్త స్టిక్కర్ అతికిస్తున్నారని మండిపడ్డారు. ఏపీలో గంటకో మర్డర్, పూటకో రేప్ జరుగుతోందని, జగన్‌రెడ్డి ఏపీని పాత బీహార్‌లా మార్చేశారని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాపట్లలో అమర్నాథ్ హత్యపై సీఎం స్పందించలేదని, అమర్నాథ్ బీసీ కాబట్టే జగన్ పరామర్శకు కూడా వెళ్లలేదన్నారు. బీసీలు అంటే జగన్‌రెడ్డికి చిన్నచూపు ఎందుకు?, అధికారంలోకి రాగానే బీసీ రక్షణ చట్టం తీసుకొస్తామని విద్యార్థి అమర్నాథ్‌ను చంపినవారిని కఠినంగా శిక్షిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. జగన్‌రెడ్డి కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్, జగన్ ప్రజలకు రూ.10 ఇస్తూ రూ.100 దోచేస్తున్నారని ఆరోపించారు. వంద సంక్షేమ పథకాలను కట్టింగ్ మాస్టర్ జగన్ రద్దు చేశారని విమర్శించారు. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తామని, యువగళం ప్రజాదరణ చూసి పిల్ల సైకోలు మొరుగుతున్నారని, సాగనిస్తే పాదయాత్ర.. అడ్డుకుంటే దండయాత్ర అవుతుందని నెల్లూరు జిల్లా నాయుడుపేట బహిరంగ సభలో నారా లోకేష్ హెచ్చరించారు.

# నాగార్జున ప్రవేట్ పాఠశాలకు కొమ్ముగాస్తున్న ఎం.ఈ.ఓ పూల్ చంద్ ను సస్పెండ్ చేయాలి.




**మహబూబాబాద్ - విశాలభారతి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న నాగార్జున ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని, నాగార్జున ప్రవేట్ పాఠశాలకు కొమ్ము కాస్తున్న ఎం.ఈ.ఓ పూల్ చంద్ ను వెంటనే సస్పెండ్ చేయాలని. పి.డి.ఎస్.యు కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ దేవేందర్ మాట్లాడుతూ.నాగార్జున స్కూల్ యజమాన్యం తమకు ఇష్టం వచ్చిన ధరలకు పేద విద్యార్థులకు అధిక ధరలకు పుస్తకాలు అమ్ముతున్న కానీ ఎం.ఈ.ఓ పూల్ చంద్ పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు.విద్యార్థుల పుస్తకాలు కొనలేక చదువులకు దూరం అవుతున్నారని విద్యార్థులకు అందని ద్రాక్షగా ప్రైవేటు యాజమాన్యం వ్యవహరిస్తుందని అన్నారు. ఎం.ఈ.ఓ కి ఎన్నిసార్లు చెప్పినా ప్రైవేట్ యజమాన్యం పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లేదా మీరు ప్రైవేట్ పాఠశాల మీద మీ వాటా ఎంతుందో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.రాజకీయ అండదండలతో విద్యార్థి సంఘాల నాయకుల పై రౌడీయిజం చేస్తున్న నాగార్జున యజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అన్నారు. విద్యార్థులను విద్యార్థుల తల్లి దండ్రులను మోసం చేస్తే ఏ ఒక్క ప్రైవేటు పాఠశాలను వదిలి పెట్టే పరిస్థితి లేదని హెచ్చరించారు.ఇకనైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలకు వత్తాసు పలుకుతున్న ఎం.ఈ.ఓ పూల్ చంద్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.




## ఎమ్మెల్యేల 'కమీషన్ల బంధు'గా దళిత బంద్

**- వైఎస్సార్ టీపి అధినేత హర్మిల**

**హైదరాబాద్ - విశాలభారతి :** దళిత బంద్ పథకం ఎమ్మెల్యేల "కమీషన్ల బంధు" గా మారిందని వైఎస్సార్టిపి అధినేత వైఎస్ షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు. దళితబంధు పథకానికి ఎమ్మెల్యేల పాత్ర ఉండడంతో అర్హులైన పేదలకు ఆ పథకం అందకుండా తమ అనుచరులకు ఇస్తున్నారని ఆమె ఆరోపించారు. దీంతో దొంగలకే మళ్ళీ తాళాలు కట్టబెట్టాడని విమర్శించారు.తక్షణమే దళితబంధు ఎంపిక ప్రక్రియలో ఎమ్మెల్యేల భాగస్వామ్యాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎవరెంత తిన్నారో అన్ని లెక్కలు ఉన్నాయని అన్నారు. నియోజక వర్గానికి 11 వందల మంది అంటే. ఒక్కో ఎమ్మెల్యే సగం కమీషన్లు తిన్నా 55 కోట్లు అని అన్నారు. 100 నియోజక వర్గాల లెక్కలు కడితే 6 వేల కోట్లు. దళిత బిడ్డల పేరు చెప్పి ఎన్నికల వేళ ఎమ్మెల్యేలకు దోచిపెట్టే కుట్ర అని తెలియజేశారు. కమీషన్లు కొట్టండి..ఎన్నికల్లో ఖర్చు పెట్టండి.. ఇదే దొర ఎమ్మెల్యేలకు ఇచ్చిన బంపర్ ఆఫర్ అని స్థానిక నేతలు అన్నారు. సాక్ష్యాధారాలు బయట పెట్టినా..దొర తీసుకున్న చర్యలు శూన్యం. కమీషన్ల కహానీ బయట పెడితే.. దొర అవినీతిపై ఎమ్మెల్యేలే తిరగబడతరని భయం పట్టుకుందని హెద్దేవా చేశారు.ఆర్థికంగా వెనుక బడిన దళిత బిడ్డలకు పూర్తి స్థాయి పరిహారం అందాలని ఒక ప్రకటనలో తెలిపారు.




## ప్రపంచాన్ని మార్చే శక్తి యువతకె ఉంది

**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి :** ప్రపంచాన్ని మార్చే శక్తి కేవలం యువతకు ఉందని సీపీఐ (యంయల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) జిల్లా 8 వ మహాసభ నిజామాబాద్ నగరంలో కోటగల్లీ నీలం రామచంద్రయ్య భవన్ లో నిర్వహించటం జరిగింది.మహాసభ సందర్భంగా మొదట పి.వై.ఎల్ జెండాను జిల్లా అధ్యక్షుడు సుంకరి రవి ఆవిష్కరించడు. ఈ సందర్భంగా ఆకుల పాపయ్య మాట్లాడుతూదేశంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతను మోసం చేసారని , రోజు రోజుకు నిరుద్యోగం దేశంలో పెరిగిపోయిందని, ఉద్యోగ నియామకాల్లో కూడా అక్రమాలు జరుగుతున్నాయని , నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని , గుట్కా మద్యం అశ్లీల సాహిత్యం , సామ్రాజ్యవాద విష సంస్కృతి వైపు మళ్ళీ యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ,పి.వై.ఎల్ యువతను ఏకం చేసి యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభలలో సీపీఐ(యంయల్) న్యూడెమోక్రసీ నాయకులు దాసు ,నీలం సాయిబాబా, పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు దేశెట్టి సాయిరెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి వనమల సత్యం , జిల్లా ఉపాధ్యక్షుడు బండమీద నర్సయ్య ప్రసంగించారు. మరియు ఈ కార్యక్రమంలో పి.వై.యల్ నాయకులు శ్రీనివాస్,వెంకటేష్ సాయినాథ్,భాస్కర్,దాసు లతో పాటు ప్రజాసంఘాల నాయకులు మరియు పి.వై.యల్ కార్యకర్తలు 100 మంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి.

**మహబూబాబాద్ - విశాల భారతి :** ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కురవి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని జ్యోతి బసు మాట్లాడుతూ...రాష్ట్ర ఎర్పాటు అయి ఇన్ని సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వ విద్యా రంగ సమస్యలు పరిష్కారించడంలో విఫలమైందని విమర్శించారు. కనీసం ప్రభుత్వ పాఠశాలలో వాచ్ మెన్ లు లేక విద్యార్థులకు భద్రత కరువు అయింది అన్నారు. పాఠశాలల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచకుండా కాలక్షేపం చెస్తుంది అన్నారు. దానితో పాటు ప్రవేట్, కార్పొరేట్ పాఠశాలలు తమ ఇష్టా రీతిగా ఫీజులు తీసుకుంటూ,పేద విద్యార్థులకు చదువు అందని ద్రాక్ష గా మార్చుతున్నాయి అన్నారు.కావున మహబాద్ జిల్లా లో ఉన్న విద్యార్థిని,విద్యార్థులు ఈ ముట్టడీ లో పాల్గొనాలని జ్యోతి బసు కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శుల కొలిపాక వీరెందర్,నిమ్మిశెట్టి మురళి మండల నాయకులు గణేష్,వాసు,జశ్వంత్, మహేష్,నరేష్ పాల్గొన్నారు.




# వివాదాస్పద స్థలాన్ని ప్రజలకిచ్చేస్తా

- మున్సిపాలిటీకి రాసిస్తున్నా
- ముత్తిరెడ్డి కూతురు తుల్జా భవాని సంచలన నిర్ణయం


**హైదరాబాద్ - విశాలభారతి :** జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి వ్యతిరేకంగా ఓ స్థలం విషయంలో పోరాటం చేస్తున్న ఆమె కుమార్తె మరోసారి మీడియా ముందుకు వచ్చారు. సిద్దిపేట జిల్లా చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దచెరువు మత్తడి కింది స్థలం.. తన తండ్రి తన పేరుపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. ఈ మేరకు ముత్తిరెడ్డి కుమార్తె తుల్జా భవానీ రెడ్డి ఆదివారం మీడియా ముందుకు వచ్చారు. ఆ స్థలాన్ని తిరిగి మున్సిపాలిటీకి అప్పగిస్తానని ఆమె తేల్చి చెప్పారు.తండ్రి తరపున క్షమాపణలు కోరిన భవానిసదరు స్థలాన్ని కోర్టు ద్వారా చేర్యాల మున్సిపాలిటీకి అప్పగిస్తామని భవానీ ప్రకటించారు. తన తండ్రి ఎమ్మెల్యేగా ఉంటూ ఇలాంటి అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేయడం తప్పు అని నిర్ద్వంద్వంగా తేల్చి చెప్పారు. తన తండ్రి తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాకముందే తన తండ్రికి రూ.వెయ్యి కోట్ల ఆస్తులు ఉన్నాయని చెప్పారు. అలాంటి ఆయన ఈ పని చేయకుండా ఉండాల్సిందని అన్నారు. నా తండ్రి ఊరి భూమి కబ్జా చేసి నా పేరున రిజిస్ట్రేషన్ చేసినందుకు నేను చేర్యాల ప్రజలకు క్షమాపణ కోరుతున్నానని అన్నారు. అంతేకాక, క్షమాపణ కోరుతూ ఉన్నట్లుగా రాసిన ఒక బోర్డును కూడా ఆ స్థలంలో పాతించారు. చేర్యాల పెద్ద చెరువు మత్తడి దగ్గర తన పేరున రిజిస్ట్రేషన్ చేసిన స్థలంలోనే భవానీ మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు. ఆ స్థలం 1,200 గజాల భూమి చుట్టూ ఉన్న ప్రహరీని ఆమె తొలగింపజేశారు.

## నిరుద్యోగ సమస్య పరిష్కారానికి యువతరం ఉద్యమించాలి



**మహబూబాబాద్ - విశాల భారతి :** రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం పై యువత ఉద్యమించాలని ప్రగతిశీల యువజన సంఘం పి.వై.ఎల్ జిల్లా అధ్యక్షులు సామపాపన్న పిలుపునిచ్చారు. ప్రగతిశీల యువజన సంఘం పి.వై.ఎల్ కొరవి డోర్నకల్ సంయుక్త మండలాల మహాసభను కొరివి మండలం రాజోలు గ్రామంలో నిర్వహించారు.ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు సామపాపన్న మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తే ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పిన కేసీఆర్ తన 9 సంవత్సరాల పదవి కాలంలో లక్ష ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేదు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని ఇచ్చిన హామీని నేటి నేటికీ అమలు చేయలేదు కేసీఆర్ హామీలకు పరిమితమై యువతను మోసం చేశాడని అన్నారు నిరుద్యోగ సమస్యపై యువతరం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటనారాయణ కామ్రేడ్ యాస వెంకట్ నారాయణ సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఎస్కే బాబన్న లు మాట్లాడారు. అనంతరం 11 మంది సభ్యులతో నూతన కమిటీ ఎన్నిక. పివైఎల్ అధ్యక్షులు వాంకుడోత్ రాములు, ఉపాధ్యక్షులు బాలెం వెంకటేష్, కార్యదర్శి నాగు బండి శంకర్రావు, సహాయ కార్యదర్శి బోడ సురేష్, కోశాధికారి రమేష్, తో పాటు 6 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల, నరేష్, దేవేందర్, వెంకన్న, ప్రభాకర్, హనుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాగల రెండు రోజుల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు



**హైదరాబాద్-విశాల భారతి:** నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటి నుంచి వాతావరణం చాలా చల్లగా మారిపోయింది. దీనితో పాటు వాతావరణ శాఖ మరో ప్రకటన విడుదల చేసింది. రానున్న రెండు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మరోవైపు హైదరాబాద్‌లో వరుసగా రెండోరోజు పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాయువ్య బంగాళాఖాతం పరిసరాల్లోని ఒడిశాపశ్చిమ బెంగాల్ తీరాలకు దగ్గరలో ఆవర్తన ప్రభావంతో.. ఇదే ప్రాంతంలో ఇవాళ అల్పపీడనం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అల్పపీడన ప్రభావంతో రానున్న రెండు రోజులపాటు తెలంగాణలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ప్రకటన విడుదల చేసింది.

# కిర్బీ పరిశ్రమ ఎన్నికల్లో బీఆర్టీయును బలపరచండి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కార్మిక శాఖ మాజీ మంత్రి పెద్దిరెడ్డి



**పటాన్ చెరు-విశాలభారతి** పటాన్ చెరు మండలం పాశమైలారం పారిశ్రామిక వాడలో గల కిర్బీ పరిశ్రమలో త్వరలో జరగనున్న కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో బిఆర్ టియు, బిఎమ్ఎస్, టిఎన్టియుసి ఐక్య కూటమి తరపున పోటీ చేస్తున్న కార్మిక శాఖ మాజీ మంత్రి పెద్దిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని అంబేద్కర్ భవన్లో కిర్బీ పరిశ్రమ బిఆర్ టియు, బిఎంఎస్, టిఎన్టియుసి కార్మిక సంఘాల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డితో పాటు మాజీ కార్మిక శాఖ మంత్రి పెద్దిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న కిర్బీ పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్, టిఎన్ టియుసి, బిఎం ఎస్ లు కూటమిగా ఏర్పడి పోటీ చేయనున్నట్లు తెలిపారు. కార్మికుల హక్కులు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే బిఆర్టియు, ఈసారి కిర్బీ పరిశ్రమ కార్మికుల సంక్షేమం కోసం కూటమిగా పోటీ చేస్తోందని అన్నారు. ప్రస్తుత అధికార యూనియన్ సిఐటియు పరిశ్రమ యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందని తెలిపారు. పరిశ్రమ లాభాల్లో కొనసాగుతున్నప్పటికీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పారిశ్రామిక రంగంలో చేపడుతున్న విప్లవత్మక సంస్కరణల మూలంగా అంతర్జాతీయ పరిశ్రమలు తెలంగాణలో పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. దీని మూలంగా లక్షలాది ఉద్యోగాలు లభిస్తున్నాయని తెలిపారు. కార్మిక హక్కుల రక్షణకు బిఆర్టియు కృషి చేస్తుందని తెలిపారు. రాబోయే కిర్బీ పరిశ్రమ కార్మిక గుర్తింపు సంఘం ఘన విజయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, కార్మిక నాయకులు మాధవరావు (బిఆర్టియు), శ్రీనివాస్ (బిఎంఎస్), సుదర్శన్ (టిఎన్టియు సి), బుచ్చయ్య, భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.





# కొల్లూరు 'డబుల్' ఇండ్లలో 50 శాతం స్థానిక పేదలకివ్వాలి

- ప్రారంభోత్సవానికి స్థానిక కాంగ్రెస్ కౌన్సిలర్లను ఆహ్వానించి అడ్డుకుంటారా
- కాంగ్రెస్ అంటే భయపడుతున్న బీఆర్ఎస్
- ప్రజా పోరాటాల ఫలితమే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి
- కాంగ్రెస్ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్ చెరువిశాలభారతి

తెల్లాపూర్ మున్సిపాలిటీ కొల్లూర్ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో 50 శాతం స్థానిక పేదలకు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు, పటాన్ చెరు నియోజకవర్గంలోని పేద ప్రజలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఆదివారం కొల్లూరు డబల్ బెడ్ రూమ్ సముదాయం వద్ద స్థానిక కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. ఇక్కడి భూముల్లో ఇండ్లు నిర్మించి ఈ ప్రాంత పేదలకు కేవలం 2000 మాత్రమే ఇండ్లు ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం దారుణం అన్నారు. స్థానిక పేదలకు అన్యాయం జరుగుతుంటే ఎమ్మెల్యే ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ కొల్లూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మయూరి రాజు గౌడ్, రాంసింగ్ నాయక్ లకు ఆహ్వానించి, హౌస్ అరెస్ట్ చేసి అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే బీఆర్ఎస్, ముఖ్యమంత్రి కెసిఆర్ భయపడుతున్నారని చెప్పారు. పటాన్ చెరు నియోజకవర్గంలో ఎకరానికి 30 కోట్ల రూపాయలు ధర పలుకుతుందని ముఖ్యమంత్రి పటాన్ చెరు సభలో చెప్పారని, ఇది కాంగ్రెస్ హాయంలో నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డు పుణ్యమేనని పేర్కొన్నారు. ప్రజా పోరాటం ఫలితం, ఫార్మా పరిశ్రమల నిధులతోనే పటాన్ చెరు పట్టణంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించబోతున్నారని, ఇందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే సాధించింది ఏమీ లేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో స్థానికులకు 50 శాతం ఇవ్వకపోతే ఆందోళన చేపడతామని, అవసరమైతే ఉద్యమిస్తామని కాట శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. కౌన్సిలర్ మయూరి రాజు గౌడ్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ సముదాయం ప్రారంభోత్సవానికి తమకు జిహెచ్ఎంసి ద్వారా ఆహ్వానించి, కార్యక్రమానికి రాకుండా అడ్డుకున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తమ ప్రాంతానికి వస్తే స్థానిక ప్రజాప్రతినిధులమైన తమకు రానివ్వకుండా హౌస్ అరెస్ట్ చేయడం దారుణమన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి రైతులు 100 ఎకరాలు ఇచ్చారని గుర్తు చేశారు. భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయడంతో పాటు స్థానిక పేదలకు న్యాయం చేయకపోతే తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వారి కోసం పోరాడుతామని హెచ్చరించారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో స్థానికులకు 50 శాతం కేటాయించాలని కోరుతూ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రెడ్డి సరితా రెడ్డి, పావని రవీందర్, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్.అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మండల అధ్యక్షులు సుధాకర్ గౌడ్, వడ్డె క్రిష్ణ, అశోక్, నర్సింగ్ రావు, ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీటీసీలు నరేందర్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ నరసింహా రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్లు ఈశ్వర్ సింగ్, శ్రీనివాస్, మున్సిపాలిటీ ప్రెసిడెంట్లు

ఎల్ రవీందర్, శశిధర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రెడ్డి సరితా రెడ్డి, పావని రవీందర్, మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, నాయకులు శ్యామ్ రావు, వీరారెడ్డి, శ్రీహరి, యాదగిరి, వెంకట్ గౌడ్, శ్రీనివాస్, వాజీద్, నవారి శ్రీనివాస్ రెడ్డి, తెల్లాపూర్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సాయినాథ్ రెడ్డి, తెల్లాపూర్ సోషల్ మీడియా ప్రెసిడెంట్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రతిపక్షాలకు భవిష్యత్తు లేదు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బీఆర్ఎస్ లో చేరిన బీజేపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు



**పటాన్ చెరు-విశాల భారతి** తెలంగాణలో ప్రతిపక్ష పార్టీలకు భవిష్యత్తు లేదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష పార్టీలు డిపాజిట్ల కోసం పోరాడాలని ఆయన చెప్పారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఈదుల నాగులపల్లికి చెందిన మాజీ ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభు ముదిరాజ్, వెంకటేష్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు శంషాబాద్ రవి, రాజు, రాములు బిక్షపతి, అర్జున్, బాబు, ప్రభు, తదితరులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ ముదిరాజ్ నాయకత్వంలో ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. 9 ఏళ్ల పరిపాలనలో ప్రతి గ్రామం, పట్టణం అభివృద్ధికి ప్రతీకలుగా నిలపడంతో పాటు, ప్రతి పేదవాడి ఆర్థిక అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో లక్ష రూపాయల నిధుల కోసం ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితిలో ఉండేవని, నేడు ప్రతి గ్రామం కోట్ల రూపాయలతో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది అని అన్నారు. రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యం కావాల్సిన ప్రతిపక్షాలు కేవలం దుష్ప్రచారానికి పరిమితమవుతున్నాయని దుయ్యబట్టారు. రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ విజయ్ కుమార్, 14వ వార్డు అధ్యక్షుడు లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ విట్టల్, పాండు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి 'జీవీఆర్' ఎంటర్ప్రైజెస్ చేయూత



**పటాన్ చెరు-విశాలభారతి** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అందించే నిధులతో పాటు, జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిన్నారం మండలం ఖాజిపల్లి గ్రామంలో జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో 50 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల హయాంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గ్రామాలు నేడు ప్రగతికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రగతి ద్వారా కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు, అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు నిర్మిస్తూ, ఇంటింటికి రక్షిత మంచినీరు అందించడంతోపాటు నర్సరీలు అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా పచ్చదనం పెంపొందిస్తున్నామని తెలిపారు. జివిఆర్ ఎంటర్ప్రైజెస్ తో పాటు వివిధ పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను రూపొందిస్తున్నామని తెలిపారు. పటాన్ చెరులో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి 15 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, గ్రామ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గద్దె నరసింహ, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, వివిధ విభాగాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి

- అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి
- కోటి రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**పటాన్ చెరు-విశాలభారతి** ప్రజల అవసరాలకు అనుగుణంగా, ప్రణాళికబద్ధంగా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని సత్య కృప ఎన్ క్లేవ్, 8వ వార్డు భ్రమరాంబికా కాలనీ, రాఘవేంద్ర కాలనీలలో ఒక కోటి ఐదు లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగు నీటి కాలువల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి కాలనీలో ప్రజాప్రతినిధుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల రూపకల్పనలో పూర్తి పారదర్శకతతో పని చేస్తున్నమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు నవనీత జగదీష్, బిజిలి రాజు, కొల్లూరి చంద్రకళ గోపాల్, ప్రమోద్ రెడ్డి, కవిత శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చౌటపురి బలరెడ్డి, కోఆప్షన్ సభ్యులు తల్లరి రములు, యూనుస్, పార్టీ కార్యకర్తలు శేఖర్, చౌటకూరి మహిపాల్ రెడ్డి, ఆంజనేయులు, నీలం బిక్షపతి ముదిరాజ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట



**పటాన్ చెరు-విశాల భారతి** ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నిబద్ధతతో పని చేస్తూ కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తున్నారని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు పట్టణ పరిధిలోని సయ్యద్ హజ్రత్ మురాధ్ అలీషా దర్గాలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు, చదర్ సమర్పణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల సీఎం కేసీఆర్ పటాన్ చెరు డివిజన్ అభివృద్ధికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేయడంతో స్థానిక మైనార్టీ నాయకులు, మత పెద్దలు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అల్లా ఆశీస్సులతో రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, సీనియర్ నాయకులు లియాకత్ అలీ, అజ్మత్, ఖాజా, వాజీద్ అలీ, అతీక్, మోయిన్, హాశం, మైనార్టీ మత పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా లయన్స్ క్లబ్ నూతన ప్రెసిడెంట్ ప్రమాణ స్వీకారోత్సవం

**మణుగూరు - విశాలభారతి :** లయన్స్ క్లబ్ నూతన ప్రెసిడెంట్ గా గాజుల పూర్ణ చందర్ రావు ప్రమాణ స్వీకారం ఆదివారం మణుగూరు లో లయన్స్ క్లబ్ మణుగూరు 29 వ, ప్రమాణ స్వీకారోత్సవం పాస్ట్ ప్రెసిడెంట్ దండ రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది. 2023 24. నూతన ప్రెసిడెంట్ గా గాజుల పూర్ణ చందర్ రావు ఎస్కె మీరా హుస్సేన్ ట్రెజరర్ అడబాల నాగేశ్వర్ రావు గా ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథులుగా మణుగూరు డిఎస్పి రాఘవేంద్ర రావు మాట్లాడుతూ మణుగూరు లో లయన్స్ సేవలు 28 సంవత్సరాలుగా చార్టర్ ప్రెసిడెంట్ శ్రీ హరిబాబు నేతృత్వం లో ఎన్నో రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు పేద ప్రజలకు చేరువయ్యారని అన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ,విరామ సమయంలో సమాజ సేవకొరకు ఉపయోగించడం లయన్స్ ఒక్క

ఔనత్యం అన్నారు. ఈ కార్యక్రమం లో పాస్ట్ గవర్నర్ లు ,కపా మురళీ కృష్ణ,దరా కృష్ణా రావు ప్రోగ్రాం చైర్ పర్సన్ గాజుల రమేష్ కుమార్, చంద్రమోహన్,ముతంసెట్టి నాగేశ్వర్ రావు,దోసపాటి

డా. సమ్మయ్యా,బోలిసెట్టి అనంద్భస్కర్,మరియు. పురప్రముఖులు పాల్గొన్నారు.



# సత్వర న్యాయం కోసం న్యాయ సేవ సంస్థను సంప్రదించాలి



**విశాలభారతి - పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో నిర్వహించిన రైతులు సాగు చట్టాలు న్యాయ సహాయం అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ అనే అంశంపై నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం లీగల్ ఎంపవర్మెంట్ అండ్ అసిస్టెంట్ ఫర్ ఫార్మర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బులు లేక న్యాయ సహాయం పొందులేక ఇబ్బందులు పడుతున్న వారి కోసం ఉచిత న్యాయ సహాయం కోసం న్యాయ సేవ సంస్థ స్థాపించడం జరిగిందన్నారు. మూడు లక్షల లోపు ఆదాయం ఉన్న వారందరూ ఈ సహాయం పొందవచ్చు అని అన్నారు. ఏలాంటి కేసులు ఉన్న ఈ సంస్థ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుల సాగు చట్టాలపై అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్స్ ప్రారంభించడం జరిగిందని, తద్వారా రైతులకు ప్రభుత్వం నుండి అందుతున్న సేవలు అందుతున్న చట్టాలు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని అన్నారు. అందుకోసం పారా లీగల్ సిబ్బందిని నియమించామన్నారు. సుమారు 124 రైతు చట్టాలు ఉన్నాయని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. రైతులు ఎక్కడైనా మోసపోయినట్లు అయితే వెంటనే సంస్థలు సంప్రదించాలని సూచించారు. న్యాయ సేవ సంస్థ ద్వారా వివిధ రకాల సేవలు అందుతున్నాయని వినియోగదారుల ఫోరం కూడా అందుబాటులో ఉంటుందన్నారు.స్వతహాగా రైతు కుటుంబం నుండి వచ్చిన బమ్మెర పోతన చారిత్రాత్మకమైన బమ్మెర గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. దశలవారీగా దేశవ్యాప్తంగా ఈ అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్స్ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. రైతులకు సంబంధించిన భూ సమస్యలు విత్తన సమస్యలు వ్యాపార సమస్యలు ఏ విషయాల పైన న్యాయ సేవ సంస్థలు సంప్రదించాలని, ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అంతకు ముందు బమ్మెర గ్రామంలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్స్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకుని, మొక్కనాటారు.బమ్మెర పోతన సమాధిని సందర్శించారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర శర్మ,నల్సార్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీకృష్ణదేవరాయ, రైతు చట్టాల డైరెక్టర్ సునీల్, గోవర్ధన్ రెడ్డి విక్రమ్ తదితరులలు రైతు చట్టాలు అవగాహన తదితర అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్స్, ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి ఆశీస్సులతో అంతా సుభిక్షం

- సిఎంకు అమ్మవారి దీవెనలు నిండుగా ఉండాలి
- బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్
- ఉట్లలో ఘనంగా గంగమ్మ తల్లి జాతర




**పటాన్ చెరు-విశాలభారతి** గంగమ్మ తల్లి ఆశీస్సులతో అంతా సుభిక్షంగా ఉందని, తల్లి దయతో పంటలుపుష్కలంగా పండుతున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. జిన్నారం మండలం ఊట్ల గ్రామంలోని చెరువు వద్ద గంగమ్మ తల్లి జాతరను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జాతరలో పాల్గొనేందుకు వెళ్లిన నీలం మధు ముదిరాజ్ కు జాతర నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పుణ్యంతో చెరువులు నిండి గంగమ్మ పరవళ్ళు తొక్కుతూ పంట పొలాలతో గ్రామాలు కళకళలాడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. గంగమ్మ తల్లి అందరిని చల్లగా చూడాలని, ముఖ్యమంత్రి కెసిఆర్ కి ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు అందజేయాలని, తల్లి దీవెనలు ఉండాలని కోరినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని గంగమ్మ తల్లికి ప్రార్థించినట్టు నీలం మధు ముదిరాజ్ తెలిపారు.



ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పులిమామిడి రాజు, గ్రామ మత్స్య శాఖ అధ్యక్షులు మహేష్, సాయి, శంకరయ్య, శ్రీశైలం, బాలేష్, లక్ష్మణ్, సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# 'హీరోయిన్లు' ఇద్దరు అవకాశ వాదులా?

విజయ్ ఫాన్స్ ఆ హీరోయిన్స్ అని ఆన్లైన్ వేదిక గా ట్రోల్ చేస్తున్నారు తలపతి విజయ్ కి హాట్ బ్యూటీలు రష్మిక మందన్నా..పూజాహెగ్డేలు విపరీతమైన అభిమానులు. సౌత్ లో తమ అభిమాన హీరోలు ఎవరంటే? విజయ్ పేరు చెబుతారు. రష్మిక అయితే ఏకంగా తన లవ్ అని కూడా అంది. ఇద్దరు విజయ్ తో సినిమాలు చేసారు. `వారసుడు` సినిమా చేస్తున్న సమయంలో రష్మిక విజయ్ ని ఎలా ఆకాశానికి ఎత్తేసేదో పాత పోస్ట్ లు చూస్తే తెలుస్తుంది. అలాగే `బీస్ట్` సమయంలో పూజాహెగ్డే కూడా అంతకు మంచి విజయ్ ని ఉద్దేశించి పోస్ట్ లు పెట్టేది. ఆ సినిమా ప్రమోషన్ కోసం వ్యక్తిగతంతో చాలా హంగామా చేసింది. ఆ హీరో బర్త్ డే సందర్భంగా ఇద్దరు భామలు చేసిన హడావుడి గురించైతే చెప్పాల్సిన పనిలేదు. ఓ ఫ్యామిలీ మెంబర్ ని మించి ట్రీట్ చేసి శుభాకాంక్షల వెల్లువ కురిపించారు. అయితే తాజాగా జూన్ 22 విజయ్ తన 49వ పుట్టిన రోజును జరుపుకున్నాడు. ఈ సందర్భంగా ఇండస్ట్రీ నుంచి అభిమానుల నుంచి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఇది ఎప్పుడు సహజంగా జరుగుతుంది కాబట్టి దీన్ని పెద్దగా హైలైట్ చేయాల్సిన పనిలేదు. అయితే రష్మిక మందన్న..పూజాహెగ్డే మాత్రం ఈసారి తలపతికి కనీసం పుట్టిన రోజు శుభాకాంక్షలు కూడా చెప్పలేదు.

# ఎస్ఎస్ఎంబీ 29 నయా అప్‌డేట్..



ఆర్ఆర్ఆర్ తర్వాత ఎస్ఎస్ రాజమౌళి కాంపౌండ్ నుంచి ఎస్ఎస్ఎంబీ 29 రాబోతున్న విషయం తెలిసిందే. తెలుగు చలన చిత్ర పరిశ్రమ నుంచి ఇదివరకెన్నడూ రాని విధంగా గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్టుగా రాబోతున్నట్టు ఇప్పటికే అప్‌డేట్స్ కూడా తెరపైకి వచ్చాయి. మహేశ్ బాబు ప్రస్తుతం గుంటూరు కారం సినిమాతో బిజీగా ఉండగా.. జక్కన్న ఎస్ఎస్ఎంబీ 29 పనులపై ఫోకస్ పెట్టాడు. తాజాగా మహేశ్ బాబు అభిమానులను ఖుషీ చేసే వార్త ఒకటి బయటకు వచ్చింది. తాజా అప్‌డేట్ ప్రకారం ఈ మూవీ స్క్రిప్ట్ వర్క్ జులై చివరకల్లా పూర్తవనుంది. నా కథ జులై కల్లా పూర్తవుతుంది ఎమోషన్స్‌తో కూడిన అడ్వెంచరస్, యాక్షన్ డ్రామా నేపథ్యంలో Raiders of the Lost Ark (1981) లైన్‌లో ఉండబోతుంది. సీక్వెల్ తెర తీసేలా క్లైమాక్స్‌ను ఉండబోతుంది..అని రైటర్ విజయేంద్రప్రసాద్ చెప్పిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ లెక్కన ముందుగా వచ్చిన వార్తల ప్రకారం వీలైనంత త్వరలోనే ఎస్ఎస్ఎంబీ 29 ప్రాజెక్ట్ లాంచ్ కావడం పక్కా అని తెలిసిపోతుంది. ఎస్ఎస్ఎంబీ 29లో మహేశ్ బాబు పాత్ర లార్డ్‌హనుమాన్ స్ఫూర్తిగా జంగిల్ అడ్వెంచర్ నేపథ్యంలో సాగనుందని ఇప్పటికే వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఎస్ఎస్ఎంబీ 29 ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో అత్యంత ఖరీదైన చిత్రాలలో ఒకటిగా రానుందని ఇన్‌సైడ్ టాక్. ఎస్ఎస్ఎంబీ 29లో ఎక్కువ భాగం అమెజాన్ ఫారెస్ట్ లో చిత్రీకరించబడుతుందని సమాచారం.



# ఫోటో స్టోరి: బాలీవుడ్ బికినీ ఛాలెంజ్

ఐస్ బకెట్ ఛాలెంజ్ ట్రెండ్ ముగిసింది. దాని నుంచి పుట్టుకొచ్చిన లవ్ బకెట్ ఛాలెంజ్ ట్రెండ్ వీగిపోయింది. #ది హమ్మస్ టబ్ ఛాలెంజ్..#15 సెకండ్స్ రెడ్ అలెర్ట్ రన్ ఛాలెంజ్...# గ్రీన్ ఇండియా ఛాలెంజ్.. ఇలా చాలా రకాల ఛాలెంజ్ లు పుట్టుకొచ్చాయి. ఇక బికినీ బీచ్ సెలబ్రేషన్స్ నుంచి కూడా చాలా రకాల ఛాలెంజ్ లు పుట్టుకొచ్చి అవి మాత్రం ఇంకా మనుగడలో ఉన్నాయి. ఇప్పటికీ బాలీవుడ్ సెలబ్రిటీల్లో బికినీ బీచ్ ఛాలెంజ్ లు మాత్రం ఇంకా టీనేజీ వైబ్స్ ని క్రియేట్ చేస్తూనే ఉన్నాయి. 50లో అడుగుపెట్టినా కానీ మలైకా అరోరా అండ్ గ్యాంగ్ ఎక్కడా తగ్గరు. ఇప్పుడు సరికొత్తగా #బికినీ డ్యాన్స్ ఛాలెంజ్ అంటూ బీచ్ ఇసుకలో రచ్చ రచ్చ చేస్తున్నారు. బాలీవుడ్ క్వీన్.. బాలీవుడ్ బ్యూటీ.. బాలీవుడ్ ఫ్యాషన్ స్టైల్ అంటూ హ్యాష్‌ట్యాగులతో ఈ ఫోటోలను వైరల్ చేస్తున్నారు. ఓవరాల్ గా చూస్తుంటే ఇంకా బికినీ ఛాలెంజ్ ల మత్తు ఇప్పట్లో వదిలేట్టు లేదు. ఇక బికినీ బీచ్ సెలబ్రేషన్స్ లో మలైకా అండ్ గ్యాంగ్ కి ప్రత్యేకమైన రికార్డ్ ఉంది. ఈ వేసవి ముగింపును ఇలా స్నేహితురాళ్లతో కలిసి మల్లా సెలబ్రేట్ చేస్తున్న తీరు ఎందరికో స్ఫూర్తినిస్తోంది. వయసుతో పనేం ఉంది మనసుండాలే కానీ! అంటూ ఈ ఫోటోలకు యూత్ పిచ్చిగా చెలరేగి కామెంట్లు షేర్ చేస్తున్నారు. అన్నట్టు .. నెక్ట్స్ బర్త్ డేని ప్రియుడు అర్జున్ కపూర్ తో కలిసి జరుపుకుంటే.. హాఫ్ సెంచరీ కొట్టిన మల్లా! అంటూ అతడు ఆటపట్టించేయడం ఖాయం. కానీ 50లోను సిక్స్ టీన్ వైబ్స్ ని క్రియేట్ చేసే మలైకాను చూస్తూ అతడు ఆ మాట అనగలడా? అంటే డౌటే .. ఏది ఏమైనా మల్లా బీచ్ బికినీ పార్టీ సెలబ్రేషన్ అంతర్జాలాన్ని షేక్ చేస్తోంది. కొందరు తన స్నేహితురాళ్లతో కలిసి గోవామాల్దీవుల్లో ఎంజాయ్ చేసేందుకు నిరంతరం విమాన టిక్కెట్లను పొందే మలైకా అరోరాకు ఈ విహారయాత్రల ఖర్చులన్నీ ఆల్మోస్ట్ ఫ్రీ. ప్రముఖ కంపెనీల స్పాన్సర్ షిప్ లతో మలైకా ఇలా టూరిజానికి బోలెడంత మేలు చేస్తుందన్నమాట. రియాలిటీ షోలు.. ఐటమ్ నంబర్లు.. ర్యాంప్ వాక్ లు.. వాణిజ్య ప్రకటనలు వగైరా వగైరా వ్యాపకాలతో సంపాదించడమేగాక ఇలా టూరిజం బేస్డ్ కాన్సెప్టులతోను మల్లా బాగానే ఆర్జిస్తోందన్నమాట. అన్నట్టు వచ్చే ఏడాది 50వ పుట్టినరోజుకు బోయ్ ఫ్రెండ్ అర్జున్ కపూర్ ఇప్పట్నుంచే ఎలాంటి ప్లాన్ లు వేస్తున్నాడో ఏమిటో!!






# సెహ్వాగ్ జోక్: బాహుబలిని కట్టప్ప ఎందుకు చంపాడో అర్థమైంది!

ప్రభాస్ 'ఆదిపురుష్' సినిమా ఫస్ట్ వీకెండ్ లో స్ట్రాంగ్ కలెక్షన్స్ అందుకున్న విషయం తెలిసిందే. టాక్ ఎలా ఉన్నా ఈ సినిమా పెట్టిన పెట్టుబడిన వెనక్కి తెస్తుందేమో అని అందరూ అనుకున్నారు. కానీ మొదటి వీకెండ్ ముగిసిన తర్వాత గత సోమవారం నుంచి సినిమా కలెక్షన్స్ అయితే దారుణంగా తగ్గుతూ వస్తున్నాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో 6వ రోజు వరకు కోటికి పైగానే ఉన్న కలెక్షన్స్ 7వ రోజు ఒక్కసారిగా లక్షల్లోకి పడిపోయింది. ఇక 8వ రోజు ఈ సినిమాకు కేవలం 65 లక్షలు మాత్రమే వచ్చాయి. ఇక 9వ రోజు ఏపీ తెలంగాణలో ఈ సినిమా ఊహించని విధంగా ఒక నమ్మకాన్ని అయితే పెంచుకుంది. నిన్న శనివారం రోజు 9వ రోజు అయినప్పటికీ ఆదిపురుష్ సినిమా 1.08 కోట్ల షేర్ కలెక్షన్స్ అయితే అందుకుంది. తెలుగు రాష్ట్రాల్లో ఊహించిన విధంగా పెరగడంతో కాస్త బయ్యర్లకు నమ్మకం పెరిగింది. కానీ ఈ లెక్క ఆదివారం వరకు మాత్రమే కొనసాగే అవకాశం ఉంది. మళ్లీ సోమవారం వస్తే సినిమా కలెక్షన్స్ తగ్గే అవకాశం అయితే ఉంది. మొత్తంగా తొమ్మిది రోజుల్లో ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో ఈ సినిమాకు 77 కోట్ల రేంజ్ లో షేర్ కలెక్షన్స్ 123 కోట్లు గ్రాస్ కలెక్షన్స్ వచ్చాయి. ఇక మిగతా రాష్ట్రాల్లో చూసుకుంటే కర్ణాటకలో 11.96 కోట్లు తమిళనాడులో 2.30 కోట్ల షేర్ వచ్చింది. ఇక కర్ణాటకలో అయితే ఇప్పటివరకు ఇంకా ఒక కోటి షేర్ కూడా అందుకోలేదు. హిందీ అలాగే మిగతా రాష్ట్రాల్లో మొత్తంగా ఈ సినిమా 9 రోజుల్లో 66.70 కోట్ల చేర్ కలెక్షన్స్ సొంతం చేసుకుంది. ఇక ఓవర్సీస్ లో 23.95 కోట్ల షేర్ కలెక్షన్స్ వచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా ఆదిపురుష్ సినిమా 9 రోజుల్లో 182.82 కోట్ల షేర్ కలెక్షన్స్ 369.70 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ అందుకుంది. ఇక ఓవరాల్ గా ఈ సినిమా 240 కోట్ల రేంజ్ లో ప్రీ రిలీజ్ బిజినెస్ చేయగా బ్రేక్ ఈవెన్ టార్గెట్ అయితే 242 కోట్లకు ఫిక్స్ అయింది. 9 రోజుల్లో వచ్చిన కలెక్షన్స్ బట్టి చూస్తే ఇంకా అదిపురుష్ సినిమా 59 కోట్ల రేంజ్ లో షేర్ కలెక్షన్స్ అందుకోవాలి. ఇక ఏది ఉన్నా కూడా ఆదివారం రోజున ఎంతో కొంత వెనక్కి రావాలి. మరి ఈ సినిమా ఎంతవరకు నష్టాలు రాకుండా చేస్తుందో చూడాలి.

# అజయ్‌భూపతి దర్శకత్వంలో..



గత ఏడాది బంగార్రాజు, ది ఘోస్ట్ చిత్రాలతో ప్రేక్షకుల్ని అలరించారు అగ్ర నటుడు నాగార్జున. ఆయన తదుపరి చిత్రం గురించి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం 'ఆర్.ఎక్స్.100' ఫేమ్ అజయ్ భూపతి దర్శకత్వంలో నాగార్జున ఓ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలిసింది. ఇటీవలే ఇద్దరి మధ్య కథా చర్చలు జరిగాయని, అజయ్‌భూపతి చెప్పిన కథలోని కొత్తదనం నచ్చడంతో నాగార్జున వెంటనే అంగీకారం తెలిపారని అంటున్నారు. ప్రస్తుతం దర్శకుడు అజయ్‌భూపతి 'మంగళవారం' చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఇది పూర్తయిన వెంటనే నాగార్జునతో చేయబోయే చిత్రాన్ని పట్టాలెక్కిస్తారని సమాచారం. త్వరలో ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన ఉంటుందని చెబుతున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.